## విలేకరులు కావలెను
**పెన్ సత్తా తెలుగు దినపత్రిక**

ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లా లకి పెన్ సత్తా దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, మండల రిపోర్టర్లు కావలెను. వార్తలు పెట్టే వారికే ప్రాధాన్యత.

ఫోన్ నెం : 9885315759



RNI:APTEL/2023/87729

# పెన్ సత్తా

ప్రశ్నించడం అందరి హక్కు...

PEN SATTA Telugu Daily





సంపుటి : 4 | సంచిక :141 | ఎడిటర్ : చింతమనేని అనిల్ కుమార్ | గురువారం 8 అక్టోబర్ 2026 | పేజీలు : 08 | వెల : 03

Published from Vishakapatnam Circulated by Vijayawada, Ongole, Chittoor, Kadapa, Tirupati. Nandyal, Hyderabad, Ananthapur, Kurnool


## కోట్లాది మంది భారతీయుల విశ్వాసమే నా అతిపెద్ద బలం

- ప్రభుత్వాధినేతగా 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రధాని మోదీ వినాయక ఆలయంలో ప్రత్యేక పూజలు
- 'సేవే లక్ష్యంగా స్వయంసేవకులు'
- తాను ఎప్పుడూ ఒంటరిగా భావించలేదు
- దేశ సాంస్కృతిక ఆత్మను కాపాడుతూ, భారత్‌కు సేవ చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్న అనేక మంది స్వయంసేవకులు, కార్యకర్తలు తనకు అండగా ఉన్నారు.
- ఒకప్పుడు మనకు ఉగ్రవాదం పెనుముప్పుగా ఉండేది
- ఇప్పుడు భారత్ అభివృద్ధి దిశగా వేగంగా పరుగులు పెడుతోంది



## ఎన్నికల కమిషనర్ల నియామకాల తీర్పు రికాల్‌పై పిటిషన్



- స్వీకరించిన సుప్రీంకోర్టు
- ఎన్నికల కమిషనర్ల నియామక చట్టంపై సుప్రీంకోర్టులో మరో కీలక మలుపు
- నాటి తీర్పును వెనక్కి తీసుకోవాలంటూ పిటిషన్ దాఖలైంది
- పిటిషన్‌ను పరిశీలిస్తామని ప్రధాన న్యాయమూర్తి వెల్లడి



## త్వరలో డీపీఆర్

- గోదావరి డెల్టాలో రూ.13.4 కోట్లతో లైడార్ సర్వే పూర్తి
- గోదావరి డెల్టా ఆధునీకరణ, శాశ్వత ముంపు సమస్య పరిష్కారంపై మంత్రి నిమ్మల రామానాయుడు అధికారులతో సమీక్షించారు.
- రూ.13.4 కోట్లతో నిర్వహించిన లైడార్ సర్వే ఆధారంగా డీపీఆర్ సిద్ధం
- రూపొందుతున్న సమగ్ర ప్రాజెక్టు నివేదిక
- అవసరమైన నిధులను మంజూరు చేసేందుకు చర్యలు

**అమరావతి**

గోదావరి డెల్టా ప్రాంతంలో ఏటా వస్తున్న ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధునీకరణ పనులకు పకడ్బందీ కార్యాచరణ సిద్ధం చేస్తోంది. జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అమరావతిలోని తన క్యాంపు కార్యాలయంలో ఇరిగేషన్ అధికారులు, సాంకేతిక నిపుణులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రూ.13 కోట్ల 40 లక్షల భారీ వ్యయంతో వివరాలు 2లో..

# మీడియాకు స్పష్టంగా
# వివరించాలి



- ప్రజల మాట వింటేనే ఎక్కువకాలం జనంలో ఉంటారు
- కేబినెట్ భేటీ అనంతరం చంద్రబాబు, మంత్రులతో పలు అంశాలపై చర్చలు
- జగనన్న కాలనీల్లో ఖాళీ ప్లాట్లు ఉంటే ఇతరులకు కేటాయించాలని సీఎం ఆదేశించారు
- కర్మయోగి కార్యక్రమంలో భాగంగా సిబ్బందికి మంత్రులు శిక్షణ ఇవ్వాలని

**అమరావతి**

సచివాలయంలో మంత్రివర్గ భేటీ అనంతరం తాజా పరిమాణాలపై మంత్రులతో సీఎం చంద్రబాబు చర్చించారు. జగనన్న కాలనీల్లో ఖాళీగా ఉన్న ప్లాట్లకు ఇక కొత్త కేటాయింపులు, లబ్ధిదారులకు మరింత వెసులుబాటు కల్పించేలా కేబినెట్ సబ్‌కమిటీ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. ఇల్లు కట్టుకునేందుకు ఆసక్తి ఉన్నవారికి ప్లాట్లు ఇవ్వాలని చెప్పారు. ప్లాట్లు దక్కిన వారు తమకు అక్కర్లేదంటే మరో ప్రాంతంలో వివరాలు 2లో..



### ఎంపీలను కొడతారా

## ఇక్కడి నుంచి కదిలేదే లేదు

- నేలపై పడుకొని ప్రియాంక గాంధీ నిరసన
- జంతర్ మంతర్‌వైపు వెళ్తున్న ఇండియా కూటమి ఎంపీలను అడ్డుకున్న ఢిల్లీ పోలీసులు
- నేలపై పడుకొని నిరసన తెలిపిన ప్రియాంక గాంధీ
- పోలీసులు తనను గాయపరిచి కింద పడేశారని ఆగ్రహం!



## యూపీ పీసీసీ అధ్యక్షురాలిగా ఆరాధన మిశ్రా..

- బ్రాహ్మణ ఓట్లపై కాంగ్రెస్ గురి
- యూపీ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా బ్రాహ్మణ నేత ఆరాధన మిశ్రా నియామకం
- బ్రాహ్మణ ఓటర్లను ఆకర్షించేందుకు కాంగ్రెస్ పాత వ్యూహం
- 2017లోనూ ప్రశాంత్ కిశోర్ సలహాతో ఇదే ప్రయోగం విఫలం

## డ్రగ్స్‌పై యుద్ధం..

- సమష్టిగా కదులుదామన్న మంత్రి లోకేశ్
- ఆంధ్రప్రదేశ్‌ను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చేందుకు కార్యాచరణ
- 'ఆపరేషన్ చైతన్యం', 'డ్రగ్స్ వద్దు బ్రో' కార్యక్రమాల విస్తరణకు ఆదేశం
- డ్రగ్స్ నివారణపై సమన్వయం కోసం త్వరలో దక్షిణాది రాష్ట్రాల కాంక్లేవ్
- అవగాహన కల్పించేందుకు మంత్రుల బృందం క్షేత్రస్థాయి పర్యటనలు
- గంజాయి రవాణాపై ఉక్కుపాదం, సరిహద్దుల్లో నిఘా పటిష్ఠం



**అమరావతి**

ఆంధ్రప్రదేశ్‌ను మాదకద్రవ్యాల రహిత రాష్ట్రంగా మార్చే లక్ష్యంతో ప్రభుత్వం తన కార్యాచరణను ముమ్మరం చేసింది. డ్రగ్స్ నిర్మూలనపై హోంమంత్రి వంగలపూడి అనిత అధ్యక్షతన ఉండవల్లిలో జరిగిన మంత్రుల బృందం సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి ఈ లక్ష్యాన్ని సాధించాలని ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు మంత్రుల బృందం క్షేత్రస్థాయిలో పర్యటించాలని వివరాలు 2లో..

# ఓటర్ల జాబితాపై
# ప్రత్యేక డ్రైవ్



- 'అనర్హులను తొలగించడమే లక్ష్యం'
- సర్ ప్రక్రియలో ఓటర్ల జాబితా నుంచి అనర్హులుగా గుర్తించినవారిని గురువారం నుంచి బీఎల్ఓలు బూత్ స్థాయిలో పరిశీలన చేయనున్నారు.
- ఈ మేరకు ప్రత్యేక డ్రైవ్ చేపడుతున్నట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించింది.
- నేటి నుంచి సర్ ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని సీఈవో నిర్ణయం

**అమరావతి**

ఏపీలో సర్' ప్రక్రియలో భాగంగా ఓటర్ల జాబితా నుంచి అనర్హులుగా గుర్తించినవారిని నేడు (గురువారం) నుంచి బీఎల్ఓలు బూత్ స్థాయిలో పరిశీలన చేయనున్నారు. ఈ మేరకు నేటి నుంచి ప్రత్యేక డ్రైవ్ చేపడుతున్నట్లు ఎన్నికల సంఘం రాష్ట్ర ప్రధాన అధికారి వివేక్‌యాదవ్ వెల్లడించారు. ప్రతి అర్హతగల ఓటర్‌ను చేర్చి, ఓటర్ల జాబితాలో అనర్హుల నమోదులు ఏవీ మిగిలిపోకుండా చూడాలన్న భారత ఎన్నికల సంఘం లక్ష్యానికి అనుగుణంగా ఈ ప్రత్యేక డ్రైవ్ చేపడుతున్నట్లు వివరించారు. రాష్ట్రంలో ప్రత్యేక విస్తృత సవరణ, 2026 కింద జరిగిన గణన దశలో, బీఎల్ఓలు 15 జూన్ నుంచి 24 వివరాలు 2లో..



## ఢిల్లీలో కుప్పకూలిన 5 అంతస్తుల భవనం

- గర్భిణి, చిన్నారితో సహా ముగ్గురు మృతి
- సీమాపురిలో భవనం కుప్పకూలిన ఘటనలో ముగ్గురు మృతి
- మరో ఎనిమిది మందికి గాయాలు

# వైల్డ్ కార్డ్ ఎంట్రీలపైనే జగన్ ఆశలు



**విశాఖపట్టణం :** వైసీపీలో వారసత్వ రాజకీయాలు జోరుగా సాగుతూ ఉంటాయి. జగన్ కూడా వైయస్ వారసుడే కాబట్టి.. పైగా ఆయన పేరు చెప్పుకునే పార్టీకి పేరు పెట్టుకున్నారు. వైయస్ పేరు లేకుంటే జగన్ కు ఈరోజుకు కూడా గుర్తింపు లేదు. ఎందుకంటే రాజశేఖర్ రెడ్డి వేసిన రాజకీయ పునాదులు అటువంటివి. జగన్ పార్టీలో కూడా వారసత్వ రాజకీయాలు జోరుగా సాగుతూ ఉంటాయి. అందువల్లే ఆ పార్టీలో ఉన్న నాయకులు తమ వారసులను లేదా బంధువులను.. ఇతర అనుచరులను రాజకీయాల్లోకి తీసుకొస్తూ ఉంటారు.ప్రస్తుతం ఏపీలో పురపాలక ఎన్నికలు జరగబోతున్నాయి. వైసిపి ఇప్పుడు అధికారం లేదు. అలాగని పూర్తిగా హ్యాండ్సప్ అవ్వకుండా.. గట్టిగా పోరాటం చేయాలని నేతలు నిర్ణయించుకున్నారు. అందువల్లే కీలకమైన నగర పాలకాలలో పోటీకి సై అంటున్నారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు మున్సిపల్ ఎన్నికలు జరిగాయి. నాడు విశాఖపట్నం.. గుంటూరు.. నెల్లూరు నగర పాలకాలను వైసిపి దక్కించుకుంది. అయితే ఈసారి కూడా ఆ మూడు స్థానాల మీద గట్టిగా దృష్టి సారించినట్టు సమాచారం.. అందువల్లే ఈ మూడు కార్పొరేషన్లలో కొత్త పేర్లు తెరమీదకి వచ్చినట్టు ప్రచారం జరుగుతుంది.విశాఖపట్నంలో బొత్స సత్యనారాయణ కుమార్తె అనూష.. గుంటూరు నుంచి మాజీ మంత్రి అంబటి రాంబాబు కుమార్తె మౌనిక.. నెల్లూరు నుంచి మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి కుమార్తె పూజిత పేర్లు వినిపిస్తున్నాయి. విశాఖపట్నం వైసిపికి కీలకమైన రాజకీయ కేంద్రం. ఇక్కడ బలమైన అభ్యర్థిని రంగంలోకి దింపాలని పార్టీ అధిష్టానం భావిస్తోంది. పొలిటికల్గా యాక్టివ్ గా ఉన్న అనూషకు ఇటీవల భీమిలి సెగ్మెంట్ బాధితులు అప్పగించింది పార్టీ. వాస్తవానికి ఆమెను జిల్లా పరిషత్ కు పోటీ చేయించే ఆలోచనలో బొత్స ఉన్నారని చర్చ కూడా నడిచింది. ఆ తర్వాత రాజకీయ పరిణామాలు వేరే విధంగా మారిపోయాయి. దీంతో భీమిలి అనూష చేతికి సొంతమయ్యాయి. భీమిలిలో పార్టీని బలోపేతం చేస్తూనే.. విశాఖ మేయర్ పీఠం రేసులో అనూషను నిలబడితే ఎలా ఉంటుందనే ఆలోచన వైసీపీకి వచ్చినట్టు తెలుస్తోంది.ఇక గుంటూరు కార్పొరేషన్ విషయంలో మాజీ మంత్రి అంబటి రాంబాబు కుమార్తె మౌనిక పేరు పరిశీలనలో ఉన్నట్టు సమాచారం. ఈమె తండ్రికి సపోర్ట్ గా నిలుస్తున్నారు. ఆమధ్య రాంబాబు కు సంబంధించిన కొన్ని వ్యవహారాలు చర్చకు దారి తీసినప్పుడు మౌనిక పొలిటికల్ స్క్రీన్ మీదకి వచ్చారు. నాడు ఆమె తండ్రికి సపోర్ట్ గా నిలిచారు. ఇక అధికార పక్షానికి గట్టిగానే కౌంటర్లు ఇచ్చారు. నాడు రాంబాబుకు సరైన వారసురాలు దొరికిందని రాజకీయవర్గాలలో చర్చ మొదలైంది. రాంబాబు ఆ మధ్య జైలుకు వెళ్లిన తర్వాత బెయిల్ మీద బయటకు వచ్చారు. ఆ తర్వాత మౌనిక అంతగా కనిపించలేదు. అయినా సరే ఆమెనే గుంటూరుకు దించితే బాగుంటుంది అని చర్చ నడుస్తోంది.నెల్లూరు కార్పొరేషన్ విషయానికొస్తే మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి కుమార్తె పూజిత పేరు వినిపిస్తోంది. గోవర్ధన్ రెడ్డి అరెస్ట్ అయిన సమయంలో పూజిత తండ్రికి సపోర్ట్ గా నిలిచారు. రాజకీయంగా స్పందించారు. ప్రస్తుతం ఆమె వైసీపీ మహిళా విభాగం సంబంధించి వర్కింగ్ ప్రెసిడెంట్గా కొనసాగుతున్నారు. అనూష, మౌనికతో పోల్చి చూస్తే పూజిత పార్టీ వ్యవహారాలలో ప్రత్యక్షంగా.. పరోక్షంగా పాత్రలు పోషిస్తున్నారు. రాజకీయంగా యాక్టివ్గా కొనసాగుతున్నారు.. సో ఈ దగ్గర 3 ముఖ్యమైన కార్పొరేషన్లలో ముగ్గురు వారసురాళ్లను రంగంలోకి దింపితే.. క్యాడర్లో కూడా ఉత్సాహం పెరుగుతుందని వైసీపీ పెద్దలు భావిస్తున్నారు.. తండ్రులకు సీనియారిటీ ఉండడం.. కుమార్తెలు కూడా దూకుడుగా ఉండడంతో రాజకీయంగా కలిసి వస్తుందని వైసీపీ అధిష్టానం భావిస్తుంది. అయితే ఇంతవరకు రిజర్వేషన్లు తేలలేదు కాబట్టి.. రాజకీయ సమీకరణాలు.. కేడర్ అభిప్రాయాలు.. ఇతర విషయాలను పరిశీలనలోకి తీసుకున్న తర్వాత వీరి ముగ్గురి పోటీ గురించి అసలు విషయాలు బయటకు తెలుస్తాయని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

# అసెంబ్లీ ఫార్ములా రగడ...




**ఒంగోలు :** ఆంధ్రప్రదేశ్లో అధికార కూటమి ఇప్పుడు మరో కీలక రాజకీయ పరీక్షను ఎదుర్కొంటోంది. అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి సాధించిన విజయాన్ని స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ పునరావృతం చేయాలన్న లక్ష్యంతో కూటమి నాయకత్వం వ్యూహరచనకు పదును పెడుతోంది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మధ్య జరిగిన సుదీర్ఘ సమావేశం ప్రాధాన్యం సంతరించుకుంది.అమరావతిలో దాదాపు రెండు గంటల పాటు జరిగిన భేటీలో స్థానిక ఎన్నికల్లో కూటమి ఎదుర్కొనే ప్రధాన సవాళ్లపై చర్చ జరిగినట్లు తెలుస్తోంది. అయితే ఈ సమావేశం కేవలం సీట్ల పంపకాలపై చర్చకే పరిమితం కాలేదన్నది రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు టీడీపీ?జనసేన మధ్య సమన్వయం ఎలా ఉండాలి? ఏ పార్టీకి ఏ ప్రాంతంలో బలం ఉంది? మిత్రపక్షాల మధ్య పోటీ కారణంగా ఓట్లు చీలకుండా ఎలా చూడాలి? అనే అంశాలే అసలు ఎజెండాగా కనిపిస్తున్నాయి.సార్వత్రిక ఎన్నికల్లో కూటమి విజయానికి ప్రధాన కారణాల్లో టీడీపీ, జనసేన మధ్య సమన్వయం ఒకటి. ఇప్పుడు అదే ఫార్ములాను స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ అమలు చేయాలని నాయకత్వం భావిస్తోంది. అయితే స్థానిక ఎన్నికల స్వభావం అసెంబ్లీ ఎన్నికల కంటే భిన్నం. ఇక్కడ అభ్యర్థుల వ్యక్తిగత ప్రభావం, స్థానిక వర్గ సమీకరణాలు, కుటుంబ రాజకీయాలు, గ్రామస్థాయి సంబంధాలు, స్థానిక నాయకుల మధ్య పోటీ వంటి అంశాలు కీలకంగా మారతాయి. అందుకే రాష్ట్రస్థాయిలో కుదిరే అవగాహనను క్షేత్రస్థాయిలో అమలు చేయడం కూటమి నాయకత్వానికి అసలు సవాలుగా మారనుంది.ఈ నేపథ్యంలో టీడీపీ, జనసేన మధ్య ప్రత్యేక సమన్వయ కమిటీ ఏర్పాటు చేయాలన్న నిర్ణయం కీలకంగా మారింది. ఏ ప్రాంతంలో ఏ పార్టీకి బలమైన కేడర్, సామాజిక ఆధారం, స్థానిక నాయకత్వం ఉందో అంచనా వేసి, అక్కడ ఆ పార్టీకి ప్రాధాన్యం ఇచ్చే విధానం తెరపైకి వస్తోంది.ఇది కేవలం సీట్ల సర్దుబాటు కాకుండా.. కూటమి ఓటు బ్యాంకును సమర్థంగా వినియోగించుకునే ప్రయత్నంగా చూడొచ్చు. ఒకే ప్రాంతంలో మిత్రపక్షాలు పరస్పరం పోటీ పడితే అధికార వ్యతిరేక ఓటుతో పాటు కూటమి ఓటు కూడా చీలిపోయే అవకాశం ఉంటుంది. ఈ ప్రమాదాన్ని ముందుగానే అడ్డుకోవడమే సమన్వయ కమిటీ ప్రధాన ఉద్దేశంగా కనిపిస్తోంది.పవన్ కళ్యాణ్తో సమావేశం అనంతరం చంద్రబాబు టీడీపీ ముఖ్య నేతలతో ప్రత్యేకంగా భేటీ కావడం కూడా రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. స్థానిక ఎన్నికల విషయంలో పార్టీ అంతర్గతంగా ఎలాంటి అసంతృప్తి తలెత్తకుండా చూడాలని చంద్రబాబు స్పష్టమైన సంకేతాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. స్థానిక ఎన్నికల్లో టికెట్ దక్కని నాయకులు, ఆశావహులు అసంతృప్తికి గురైతే దాని ప్రభావం నేరుగా క్షేత్రస్థాయిలో పడే అవకాశం ఉంది. అందుకే వ్యక్తిగత ప్రయోజనాల కంటే కూటమి ప్రయోజనాలే ముఖ్యమని టీడీపీ నాయకత్వం స్పష్టం చేస్తోంది.స్థానిక సంస్థల ఎన్నికలు కూటమికి కేవలం మరో ఎన్నిక కాదు. అధికారంలోకి వచ్చిన తర్వాత టీడీపీ?జనసేన భాగస్వామ్యం క్షేత్రస్థాయిలో ఎంతవరకు బలపడిందో తేల్చే పరీక్ష కూడా. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కనిపించిన ఐక్యతను గ్రామస్థాయి రాజకీయాల్లో కొనసాగించగలిగితే కూటమి మరింత బలపడే అవకాశం ఉంటుంది.అయితే స్థానిక ఎన్నికల్లో వ్యక్తిగత ఆశలు, స్థానిక ఆధిపత్య పోటీలు, టికెట్ల కోసం పోటీ పెరగడం సహజం. ఈ విభేదాలను ఎంత సమర్థంగా పరిష్కరిస్తారన్నదే కూటమి విజయానికి కీలకంగా మారనుంది.మొత్తంగా చంద్రబాబు?పవన్ భేటీని చూస్తే.. స్థానిక ఎన్నికల్లో ఎవరు ఎన్ని స్థానాలు గెలుస్తారనే దానికంటే ముందుగా కూటమి భాగస్వామ్య పక్షాలు ఒకరినొకరు ఎంతవరకు సమన్వయం చేసుకుంటాయన్నదే అసలు రాజకీయ కథగా మారుతోంది. గ్రామస్థాయిలో ఈ సమన్వయం సక్సెస్ అయితే స్థానిక ఎన్నికల ఫలితాలు కూటమికి మరో పెద్ద రాజకీయ బలంగా మారే అవకాశం ఉంది.

# గాడిన పడుతున్న ఆర్థిక వ్యవస్థ

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గుడ్ న్యూస్. ఆర్థిక కష్టాలతో ఇబ్బంది పడుతున్న ఆ రాష్ట్రం ఇప్పుడు గాడిలో పడుతుంది. చంద్రబాబు దార్శనీయకమైన పరిపాలన ఆ రాష్ట్రానికి ఆయువు పట్టు లాగా మారింది. ఆయన నాయకత్వంలో ఏపీ రాష్ట్రం అనేక రంగాలలో అభివృద్ధి సాధిస్తోంది. ఇప్పుడు ఏకంగా జాతీయ సగటును మించిపోయింది.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఖజానాకు జీఎస్టీ వసూళ్లు ఊరట కలిగించే విధంగా ఉన్నాయి. రాష్ట్రంలో పన్ను ఆదాయం పెరుగుతున్న నేపథ్యంలో ఆర్థిక కార్యకలాపాలలో కదలిక కొనసాగుతోంది. ముఖ్యంగా 2026 సెప్టెంబర్ లో ఏపీ నెట్ జిఎస్టి వసూళ్లు జాతీయ వృద్ధి సగటును మించిపోయాయి. దీంతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ప్రభుత్వం సంతృప్తి వ్యక్తం చేస్తోంది.2026 సెప్టెంబర్ నెలలో ఆంధ్రప్రదేశ్ నెట్ జిఎస్టి వసూళు 3,182.87 కోట్లకు చేరుకున్నాయి. గత ఏడాది వసూళ్లు సెప్టెంబర్ నెలలో 2,789.50 కోట్లుగా ఉన్నాయి. గత ఏడాదితో పోల్చి చూస్తే వసూళ్ల వృద్ధి 14.1 సున్న శాతంగా నమోదయింది. ఇక ఇదే సమయంలో జాతీయస్థాయిలో పోస్ట్ సెటిల్మెంట్ నెట్ జిఎస్టి వృద్ధి రేటు సాగటు 8 శాతం గా ఉంది. అంటే జాతీయ సగటుతో పోల్చి చూస్తే ఏ అభివృద్ధి గణనీయంగా నమోదయింది.ఈ ఏడాది ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు పరిశీలిస్తే రాష్ట్ర నెట్ జిఎస్టి వసూళ్లు 19,635.49 కోట్లకు చేరుకున్నాయి. గత ఎడాది ఇదే కాలంలో 16,760.21 కోట్లుగా వసూళ్ళు ఉన్నాయి. గత ఏడాదితో పోల్చి చూస్తే ఏకంగా 18% వృద్ధి నమోదయింది. మొత్తం కమర్షియల్ ట్యాక్స్ వసూళ్లు కూడా సెప్టెంబర్ నాటికి 30,435.98 కోట్లకు చేరుకున్నాయి. గత ఏడాది ఇదే సమయానికి 25,892.92 కోట్లుగా ఉన్నది. గత ఏడాదితో పోల్చి చూస్తే వృద్ధిరేటు ఏకంగా 18% అధికంగా నమోదయింది.ఈ పెరుగుదలకు పన్ను చెల్లింపుల్లో మెరుగైన అనుసరణ.. కట్టుదిట్టమైన తనిఖీ.. రెవెన్యూ మానిటరింగ్.. ఆర్థిక కార్యకలాపాల విస్తరణ వంటివి కారణాలని అధికారులు చెబుతున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత డేటా అనలటిక్స్.. యూపీఐ లావాదేవీల విశ్లేషణ.. ఐ జిఎస్టి రివర్సల్స్ డిస్కం ఆదారిత రిజిస్ట్రేషన్ వెరిఫికేషన్ వంటి చర్యలను చంద్రబాబు ప్రభుత్వం అమలు చేయడంతో ఆదాయం పెరిగిపోయింది.ప్రభుత్వ చర్యలు మాత్రమే కాకుండా.. వినియోగం.. వ్యాపార కార్యకలాపాలు.. పన్ను అనుసరణ వంటి అనేక అంశాలు కూడా జీఎస్టీ వసూళ్లకు దోహదం చేశాయని వాణిజ్య శాఖ అధికారులు చెబుతున్నారు. జాతీయస్థాయిలో సెప్టెంబర్ 2026 లో మొత్తం స్థూల జిఎస్టి వసూళ్లు కూడా 14.7% పెరిగాయి. మొత్తంగా 2.3 లక్షల కోట్లకు చేరుకున్నాయి. మొత్తంగా చూస్తే జిఎస్టి వసూళ్లలో ఏపీ నమోదు చేస్తున్న అభివృద్ధి రాష్ట్ర ప్రజలకు కొంత ఆర్థిక వెసులుబాటు కల్పించే పరిణామం లాగా కనిపిస్తోంది. రాబోయే రోజుల్లో ఇదే ధోరణి కొనసాగితే ఏపీ రాష్ట్రం ఆర్థికంగా మరింత అభివృద్ధి సాధిస్తుంది. సమర్థవంతమైన నాయకత్వం.. ఆర్థిక అంశాలలో పొదుపు వల్ల ఈ స్థాయిలో వసూళ్లు సాధ్యమయ్యాయి. కాగా, ఏపీ ఖజానా ఇలా కావడం.. జగన్ కు మింగుడుపడని వార్త అని టీడీపీ నాయకులు అంటున్నారు.

# కార్యకర్తలే పార్టీకి వెన్నెముక.. వారి సంక్షేమమే లక్ష్యం!

ఎటపాకలో వైఎస్సార్సీపీ కార్యకర్తలకు ఐడీ, ప్రమాద బీమా కార్డుల పంపిణీ

పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు అండగా ఉంటాం: మండల నాయకులు



పార్టీ కోసం రాత్రింబవళ్లు కష్టపడుతున్న కార్యకర్తల సంక్షేమానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రాధాన్యత ఇస్తోందని మండల నాయకులు పేర్కొన్నారు. వైఎస్సార్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి సూచనలతో ఎటపాక మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం పార్టీ కార్యకర్తలకు ప్రత్యేక గుర్తింపు కార్డులు, ఉచిత ప్రమాద బీమా కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పార్టీకి కార్యకర్తలే వెన్నెముకగా నిలుస్తున్నారని అన్నారు. పార్టీ కోసం అంకితభావంతో పనిచేస్తున్న కార్యకర్తలు, వారి కుటుంబాలకు భరోసా కల్పించాలనే ఉద్దేశంతో గుర్తింపు కార్డులతో పాటు ప్రమాద బీమా సౌకర్యాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. కార్యకర్తల కష్టసుఖాల్లో పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. మండల కమిటీ నాయకులు, ముఖ్య నేతలు తమ చేతుల మీదుగా కార్యకర్తలకు ఐడీ, ఇన్సూరెన్స్ కార్డులను అందజేశారు. కార్డులు అందుకున్న కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేస్తూ పార్టీ బలోపేతానికి మరింత ఉత్సాహంతో పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎటపాక మండల అధ్యక్షుడు ఆకుల వెంకటరామారావు (పెద్దోడు), రాష్ట్ర కార్యదర్శి కురినాల వెంకటేశ్వర్లు (బుజ్జి), మండల సోషల్ మీడియా విభాగం అధ్యక్షుడు, మాజీ ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు గుడిమల్ల నాగలక్ష్మి, యువజన విభాగం అధ్యక్షుడు తోట శశికుమార్ చల్లమని, పెనుబల్లి కోటేష్, పులుసు వంశీ, కాటం స్వరూప, సుజాత, వినోద్, నరేష్, భద్రయ్య, పాపారావు, సోడే ప్రసాద్, ఎడ్ల ప్రసాద్, పండు బాబు, నూతి రమేష్, బోయిన శీను, బాబురావుతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, కార్డు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## డ్రగ్స్పై యుద్ధం..

-మొదటిపేజీ తరువాయి

ఈ సమావేశంలో తీర్మానించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, యువతను, విద్యార్థులను డ్రగ్స్ మహమ్మారి బారి నుంచి కాపాడేందుకు బహుముఖ వ్యూహంతో ముందుకు సాగాలని సూచించారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఇప్పటికే 'ఈగల్ క్లబ్'లను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో 'ఆపరేషన్ చైతన్యం', విద్యాసంస్థల సమీపంలో 'సేఫ్ క్యాంపస్ జోన్', యువత కోసం 'డ్రగ్స్ వద్దు బ్రో' వంటి కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలని అధికారులను ఆదేశించారు. యూనివర్సిటీలు, కాలేజీల్లో విద్యార్థులతో నెలకోసారి టౌన్ హాల్ సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించాలన్నారు. డ్రగ్స్ నివారణపై ఇతర రాష్ట్రాలతో సమన్వయం కోసం త్వరలో విశాఖపట్నంలో దక్షిణాది రాష్ట్రాల కాంక్లేవ్ నిర్వహించాలని, సింథటిక్ డ్రగ్స్ నియంత్రణలో పంజాబ్ పోలీసుల అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. హోంమంత్రి అనిత మాట్లాడుతూ, ఒడిశా నుంచి గంజాయి రవాణాను అడ్డుకునేందుకు సరిహద్దు చెక్పోస్టుల్లో నిఘాను పటిష్ఠం చేశామని, డ్రోన్ల వినియోగాన్ని కూడా పెంచుతామని తెలిపారు. సమాజంలో చైతన్యం తెచ్చేందుకు 'బ్రేక్ ద సైలెన్స్' పేరుతో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆమె వివరించారు.

ఈగల్ ఐజీ ఆకె రవికృష్ణ మాట్లాడుతూ, రాష్ట్రంలో పట్టుబడిన గంజాయి చాక్లెట్లు బీహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల నుంచి వచ్చినట్లు గుర్తించామని, ఆయా రాష్ట్రాల అధికారులను అప్రమత్తం చేశామన్నారు. ప్రిస్క్రిప్షన్ లేకుండా మత్తు మందులు విక్రయిస్తున్న 20 మెడికల్ షాపులను సీజ్ చేశామని, విజయవాడ, రాజమండ్రి నగరాల్లోని బ్లేడ్ బ్యాచ్లపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. డ్రగ్స్ రవాణాను గుర్తించేందుకు 36 శిక్షణ పొందిన జాగిలాలను వినియోగిస్తున్నామని, రాపిడ్ డ్రగ్ డిటెక్షన్ కిట్లతో అనుమానితులకు పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 192 మంది పాత నేరస్థులను గుర్తించి, వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ఈ సమావేశంలో మంత్రులు సత్యకుమార్ యాదవ్, కొల్లు రవీంద్ర, గుమ్మిడి సంధ్యారాణి, ఇంటిలిజెన్స్ చీఫ్ మహేశ్ చంద్ర లడ్డా, హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార విశ్వజిత్ తదితరులు పాల్గొన్నారు.

## మీడియాకు స్పష్టంగా వివరించాలి

-మొదటిపేజీ తరువాయి

ఇవ్వాలని ఆదేశించారు. కర్మయోగి కార్యక్రమంలో భాగంగా మంత్రులు తమ శాఖల సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని చంద్రబాబు సూచించారు. మోదీని 'రైట్ టైమ్- రైట్ ప్లేస్- రైట్ లీడర్'గా చంద్రబాబు అభివర్ణించారు. నరేంద్ర మోదీ కార్యక్రమాలపై నిరంతరం ఫీడ్బ్యాక్ తీసుకుంటారని మంత్రి లోకేశ్ తెలిపారు. ప్రధానిగా ఉన్నప్పటికీ అందరి అభిప్రాయాలను మోదీ వింటారని సీఎం అన్నారు. మంత్రులు కూడా ప్రజలు చెప్పే విషయాలను శ్రద్ధగా విని సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలని ముఖ్యమంత్రి సూచించారు. నాయకుడు ప్రజల మాట వింటేనే ఎక్కువకాలం జనంలో ఉండగలరని పేర్కొన్నారు. కేబినెట్ నిర్ణయాలను కలెక్టర్లకు వివరించి క్షేత్రస్థాయిలో సమీక్షించాలని చెప్పారు.

స్వయం ఉపాధి సంఘాల వద్ద ఉన్న రూ.30,000 కోట్ల కార్పస్ నిధులను ప్రస్తావిస్తూ మిగిలిన గ్రూపులను కూడా ఆ స్థాయికి తీసుకెళ్లాలని ముఖ్యమంత్రి సూచించారు. కుప్పంలో ఇజ్రాయెల్ సాంకేతికతతో వ్యవసాయాన్ని అభివృద్ధి చేయాలన్న తన ఆలోచనను గుర్తు చేసిన చంద్రబాబు, అదే సాంకేతికతను మోదీ గుజరాత్లో విజయవంతంగా అమలు చేయించారని తెలిపారు. కేబినెట్కు నలుగురు మంత్రులు గైర్హాజరైన అంశంపై మీడియా కథనాలను సీఎం ప్రస్తావించారు. అమాత్యులు రాకపోవడానికి కారణాలు తనకు తెలుసని, ఇకపై అన్ని విషయాలను మీడియాకు స్పష్టంగా వివరించాలని ముఖ్యమంత్రి సూచించారు.

మరోవైపు సీఎం చంద్రబాబుతో మంత్రి నారాయణ సమావేశమయ్యారు. రాజధానిలో కేటగిరి-4, ఎండోమెంట్ భూముల అంశంపై చర్చించారు. వీటిపై స్పందించిన ముఖ్యమంత్రి భూములకు సంబంధించిన న్యాయపరమైన అంశాలను పరిశీలించిన తర్వాత మరోసారి తన దృష్టికి తీసుకురావాలని నారాయణకు తెలిపారు.

## ఓటర్ల జాబితాపై ప్రత్యేక డ్రైవ్

-మొదటిపేజీ తరువాయి

జూలై, 2026 వరకు ఇంటింటి పర్యటన చేశారు. మరణం, శాశ్వత నివాస మార్పు, బహుళ నమోదులు, ఆచూకీ తెలియకపోవడం, ఇతర కారణాల వల్ల మొత్తం 44.89 లక్షల మంది ఓటర్లు వారు ఇచ్చిన చిరునామాలలో కనబడలేదని నివేదించారు. బీఎల్ఓలు ఇంటింటికీ గణన పూర్తి చేసి తర్వాత 3.71 కోట్ల మంది ఓటర్లతో కూడిన ముసాయిదా ఓటర్ల జాబితాలను జూలై 31న రాష్ట్రంలో ప్రచురించారు. ఏ ఒక్క

# జనసేన లోకి వైసీపీ, సీపీఎం నేతలు..

**పలువురు విద్యావేత్తలు, వ్యాపారవేత్తల చేరిక.**

**కండువాలు కప్పి పార్టీ లోకి సాదరంగా ఆహ్వానించిన నాగబాబు.**

**విజయవాడ, పెన్ సత్తా, అక్టోబర్ 07:** పార్లమెంట్ నియోజకవర్గానికి చెందిన పలువురు వైసీపీ, సీపీఎం నాయకులతో పాటు విద్యాసంస్థల నిర్వాహకులు, వ్యాపారవేత్తలు బుధవారం జనసేన పార్టీలో చేరారు. పార్టీ ప్రధాన కార్యదర్శి, శాసన మండలి సభ్యులు, ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్ నాగబాబు వారికి కండువాలు కప్పి సాదరంగా పార్టీ లోకి ఆహ్వానించారు. వైసీపీ నాయకులు మధుసూదన్, కటకం జ్యోతి, ఆల్లూరి శంకర్, మద్రి బెంజిమన్, సీపీఎం నేత కొంపెల్ల భాను లక్ష్మి నారాయణ, పలువురు విద్యాసంస్థల కరస్పాండెంట్లు, ప్రిన్సిపాళ్లు, సామాజిక కార్యకర్తలు, వ్యాపారవేత్తలు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. విజయవాడ తూర్పు, పశ్చిమ, సెంట్రల్ నియోజకవర్గాలతో పాటు గన్నవరం నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రముఖులు ఈ సందర్భంగా జనసేనలో చేరారు. వీరితో పాటు సుమారు 300 మంది జనసేన పార్టీలో చేరారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి, విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త అమ్మిశెట్టి వాసు ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. పవన్ కళ్యాణ్ కార్యకర్తలను, కుటుంబ సభ్యులుగా ఆదరిస్తారని నాగబాబు అన్నారు. ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పార్టీ కార్యకర్తలందరినీ సొంత కుటుంబ సభ్యులుగా ఆదరిస్తారని, క్షేత్ర స్థాయిలో కష్టపడిన ప్రతి ఒక్కరికీ గుర్తింపు ఉంటుందన్నారు. ఆ గుర్తింపు కొంచం వెనుకా ముందు దక్కవచ్చు అని, నాతో సహా ఈ వేదిక మీద ఉన్న ప్రతి ఒక్కరికీ అలానే గుర్తింపు దక్కిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ కోసం కష్టపడి, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ కచ్చితంగా న్యాయం జరుగుతుంది అన్నారు. అనంతరం నాగబాబు చేతుల మీదుగా జన సైనికులకు ఆటోలు, స్వయం ఉపాధి ఉపకరణాలు, జన సైనికులు, వీరమహిళలు, చిరు వ్యాపారులకు స్వయం ఉపాధి కల్పించే లక్ష్యంతో పార్టీ రాష్ట్ర కార్యదర్శి అమ్మిశెట్టి వాసు ఆధ్వర్యంలో చేపట్టిన సేవా



కార్యక్రమంలో నాగబాబు పాల్గొని లబ్ధిదారులకు ఉపకరణాలు అందజేశారు. 40 మంది జనసైనికులకు ఆటోలు, 25 మంది వీరమహిళలకు కుట్టు మిషన్లు, 25 మంది చిరు వ్యాపారులకు తోపుడు బండ్లను నాగబాబు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి, రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ ఛైర్మన్ కళ్యాణం శివ శ్రీనివాస్, పార్టీ ముఖ్య నాయకులు, పెనుగొండ సుబ్బా రాయుడు, ఏపీఐఐసీ డైరెక్టర్ మండలి రాజేష్, కనకదుర్గ ఆలయం ట్రస్ట్ బోర్డు మెంబర్ ఠాకూర్ పద్మావతి, హజ్ కమిటీ సభ్యులు అబిద్, వీర మహిళా విభాగం నాయకురాళ్లు రావి సౌజన్య, మల్లెపు విజయలక్ష్మి, పార్టీ నాయకులు బొలిశెట్టి వంశీ తదితరులు పాల్గొన్నారు.

# 2 కే రన్ లో పాల్గొన్న మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి.





**మార్కాపురం, పెన్ సత్తా, అక్టోబర్ 07:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము - రాష్ట్ర అటవీ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 2 వ తేదీ నుంచి 8 వ తేదీ వరకు జరుగుతున్న "వన్యప్రాణి వారోత్సవాలు-2026" భాగంగా మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి మార్కాపురం పట్టణంలో కంభం బస్టాండ్ లోని జిల్లా అటవీశాఖ కార్యాలయం వద్ద నుండి గవర్నమెంట్ హాస్పిటల్ వరకు 2కే -రన్ కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించి పాల్గొన్నారు. బుధవారం ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత, జిల్లా డి ఫ్ ఓ, నాయకులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి మాట్లాడుతూ వన్యప్రాణి వారోత్సవాల్లో భాగంగా 2 కే - రన్ కార్యక్రమంలో పాల్గొనటం సంతోషంగా ఉందని ప్రతి ఒక్కరు వన్యప్రాణులను, అడవులను కాపాడుకోవాలని తద్వారా ప్రకృతి తమతౌల్యత దెబ్బ తినకుండా సమయానికి వర్షాలు పడతాయి అని తద్వారా ప్రజలకు మేలు జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# చింతమనేని ఆధ్వర్యంలో వైసీపీ నుంచి టీడీపి లోకి

**దెందులూరు, పెన్ సత్తా, అక్టోబర్ 07:** మండలం దోసపాడు గ్రామంలో వైసీపీ కి భారీ షాక్ తగిలింది – 50 మంది టీడీపీలో చేరిక. దెందులూరు మండలం దోసపాడు గ్రామానికి చెందిన సుమారు 50 మంది వైసీపీ ని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. వారందరికీ దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ టీడీపీ కండువా వేసి పార్టీ లోకి ఘనంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి, కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని తెలిపారు. వారికి పార్టీలో తగిన ప్రాధాన్యత ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# 8వ వార్డులో తాగునీటి సమస్యకు పరిష్కారం-నూతన బోరుకు చేతిపంపు ఏర్పాటు

**మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు**

**ధర్మవరం,అక్టోబర్ 07 (పెన్ సత్తా)** పట్టణంలోని 8వ వార్డులో తాగునీటి సమస్యకు పరిష్కారం చూపే దిశగా ఏర్పాటు చేసిన నూతన బోరుకు చేతిపంపును అమర్చారు. ఇటీవల మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు నూతన బోరు ఏర్పాటు చేయగా, బోరులో నీటి లభ్యత ఏర్పడిన నేపథ్యంలో తాజాగా చేతిపంపును ఏర్పాటు చేసి ప్రజలకు నీటిని అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా బోరు వద్ద గంగ పూజ నిర్వహించి, చేతిపంపును మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు,8వ వార్డు బీజేపీ ఇంచార్జ్ జూటూరు వెంకటేష్, వార్డులోని మహిళలు స్థానికులతో కలిసి ప్రారంభించారు. చేతిపంపు ద్వారా నీటిని అందుబాటులోకి తీసుకురావడంతో



స్థానిక ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం హరీష్ బాబు మాట్లాడుతూ,8వ వార్డులో తాగునీటి సమస్యను స్థానిక ప్రజలు మంత్రి సత్యకుమార్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లడంతో, ప్రజలకు నీటి ఇబ్బందులు లేకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించడం జరిగిందన్నారు. ఆదేశించారు. మంత్రి ఆదేశాల మేరకు బోరు తవ్వకం సమయంలో సుమారు 100 అడుగుల లోతులోనే మూడు ఇంచుల మేర నీటి లభ్యత ఏర్పడింది అని తెలిపారు. బోరు పనులు పూర్తయిన అనంతరం తాజాగా చేతిపంపును అమర్చడం జరుగుతుందన్నారు. బోరులో నీటి లభ్యత ఏర్పడిన అనంతరం చేతిపంపును ఏర్పాటు చేసి,నేడు ప్రజల వినియోగానికి అందుబాటులోకి తీసుకురావడం సంతోషకరమన్నారు.

ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు,బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# పల్లె పండుగతో గ్రామాల రూపురేఖలు మారుతున్నాయి ఎమ్మెల్యే బండారు.



**కొత్తపేట, పెన్ సత్తా, అక్టోబర్ 07:** వాడపాలెం గ్రామంలో 1 కోటి 53 లక్షల రూపాయలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు. పల్లె పండుగతో గ్రామాల రూపురేఖలు మారుతున్నాయని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానంద రావు అన్నారు. డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం వాడపాలెం గ్రామంలో బుధవారం నాడు కోటి 53 లక్షల రూపాయలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన మరియు ప్రారంభోత్సవాలు ఆయన నియోజకవర్గం అబ్సర్వర్ కన్నబాబు మరియు మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లి మంగాదేవి భీమరావు తో కలిసి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తపేట నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నానన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పదంలో దూసుకుపోతుందన్నారు. కూటమి ప్రభుత్వంలో కొత్తపేట నియోజకవర్గం లోని అన్ని గ్రామాలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే సత్యానంద రావు తెలిపారు.

# దసరా నవరాత్రుల ఉత్సవాల గోడ పత్రిక విడుదల చేసిన కొణతాల.



**అనకాపల్లి, పెన్ సత్తా, అక్టోబర్ 07:** ఉత్తరాంధ్ర ఇలవేల్పు, గవరపాలెంలో వెలిసిన నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో దసరా నవరాత్రుల ఉత్సవాల గోడ పత్రిక ను మాజీ మంత్రి, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు భత్తుల తాతయ్య బాబు, గవర కార్పొరేషన్ ఛైర్మన్ మల్ల సురేంద్ర, డీసీఎంఎస్ ఛైర్మన్ కోట్ని బాలాజీ, దేవాదాయ శాఖ జిల్లా అధికారి కే సుధారాణి ఆవిష్కరించారు. కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ దసరా ఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించాలని, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని, సాంస్కృత కార్యక్రమాలు నిర్వహించాలని, లైటింగు త్రాగునీరు ఏర్పాటు చేయాలని పాలక మండల సభ్యులకు, అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఛైర్మన్ పీలా నాగశ్రీను (గొల్ల బాబు), ఆలయ సహా కమిషనర్ యాళ్ళ శ్రీధర్, ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్, దాడి రవి కుమార్,పొలిమేర స్వాతి ఆనంద్, మారిశెట్టి శంకర్రావు, కాండ్రేగుల రాజారావు, మజ్జి జానకి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్, వడ్డాది మంగ, కోనేటి సూర్యలక్ష్మి పైడిరాజు, యర్రవరపు సంతోషి కుమారి నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ ఆయాల నియామక పత్రాలు అందజేసిన చింతమనేని.



**ఏలూరు, పెన్ సత్తా, అక్టోబర్ 07:** జెడ్పీ హాల్లో అంగన్వాడీల తో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సమీక్ష – 32 మంది కి ఆయాలకు నియామక పత్రాలు అందజేసారు. ఏలూరు దెందులూరు నియోజకవర్గ అంగన్వాడీ కేంద్రాల మౌలిక వసతులు, సిబ్బంది సమస్యల పై జెడ్పీ హాల్లో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సమీక్ష నిర్వహించారు. సిబ్బంది చెప్పిన ప్రతి సమస్య పై అక్కడి కక్కడే స్పందించి – ఆగిపోయిన భవనాల పూర్తి, స్టవ్ ల రిపేర్, వైఫై, ఫెన్సింగ్, రేషన్ డెలివరీ, ప్రత్యేక మీటర్లు ఏర్పాటుకు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం నూతనంగా ఎంపి కైన 32 మంది అంగన్వాడీ ఆయాలకు నియామక పత్రాలు అందజేశారు. కూటమి ప్రభుత్వం అంగన్వాడీలకు కొండంత అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రంలో నాయకులు, అధికారులు, అంగన్వాడీలు, తదితరులు పాల్గొన్నారు.

## జనవాణిలో ప్రజా సమస్యలను విన్న సుందరపు.



**యలమంచిలి, పెన్ సత్తా, అక్టోబర్ 07:** నియోజకవర్గం లోని జిల్లా పరిషత్ కార్యాలయంలో నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో జనవాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం లోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలు, వినతిపత్రాలను ఎమ్మెల్యే స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పార్టీలకు అతీతంగా తన దృష్టికి తీసుకువస్తే, సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని వీలైనంత త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలకు న్యాయం చేయడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా జనవాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల మేరకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే ప్రజలు తమ సమస్యలను నేరుగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చే అవకాశం జనవాణి కార్యక్రమం ద్వారా కలుగుతోందని, వచ్చిన ప్రతి వినతికి సంబంధించి సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చూపేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యలమంచిలి నియోజకవర్గం లోని నాలుగు మండలాలకు చెందిన అధికారులు, కూటమి నాయకులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, అధికారులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి నూతన కమిటీ సభ్యులు అంకితభావంతో పనిచేయాలి వంశీ కృష్ణ.

కొత్తరోడ్ గరుడా జగన్నాయకుల వారి సత్రం నూతన కమిటీ ఎన్నిక.

చైర్మన్, సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే.



**విశాఖపట్నం, పెన్ సత్తా, అక్టోబర్ 07:** దక్షిణ నియోజకవర్గం కొత్త రోడ్ లోని గరుడా జగన్నాయకుల సత్రం నూతన కమిటీ చైర్మన్, సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు, జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ నూతన కమిటీ చైర్మన్, సభ్యులను శాలువాలతో సత్కరించి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనతో పాటు సత్రం ప్రతిష్టను మరింత పెంచేలా నూతన కమిటీ సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. పదవులు బాధ్యతతో కూడుకున్నవని, అప్పగించిన బాధ్యతలను నిబద్ధత, అంకితభావంతో నిర్వర్తిస్తూ ప్రజల విశ్వాసాన్ని చూరగొనాలని ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ తెలిపారు. సేవా కార్యక్రమాలను విస్తృతం చేస్తూ మరింత ఉన్నత మైన పదవులు పొందేలా ప్రతి ఒక్కరూ ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో, అధికారులు, కూటమి శ్రేణులు, నాయకులు, జనసైనికులు, కార్యకర్తలు, అభిమానులు, భక్తులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# సేవాజ్యోతి ర్యాలీ లో పివిఎన్ మాధవ్



**విశాఖపట్నం, పెన్ సత్తా, అక్టోబర్ 07:** భారత ప్రధాని నరేంద్ర మోదీ 25 వసంతలా సుపరిపాలన (13 ఏళ్ల ముఖ్యమంత్రిగా, 12 ఏళ్ళు ప్రధానమంత్రిగా) పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా అధ్యక్షులు పరశురామ రాజు అధ్యక్షతన, యువమోర్చా ఆధ్వర్యంలో దక్షిణ కోస్తా రైల్వే జోన్ నిర్మాణ ప్రాంతాన్ని సందర్శించి అక్కడనుండి సేవాజ్యోతి ర్యాలీ ని ఆరిలోవ, తోటగరువు ఎర్రి దుర్గామాంబ సమావేశ మందిరం నందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మోదీ ప్రసంగాన్ని వీక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పివిఎన్ మాధవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2001 అక్టోబర్ 7 న నరేంద్ర మోదీ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రోజు మొదలైన ప్రస్థానం నేటికీ 25 ఏళ్లుగా దేశవ్యాప్తంగా ఎన్నో అద్భుతమైన మార్పులకు నాంది పలికింది అన్నారు. నరేంద్ర మోదీ నాయకత్వంలో బీజేపీ ప్రపంచం లోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా ఎదగడం, దేశ కీర్తి ప్రపంచ వ్యాప్తంగా మరింతగా పెరగడం ఎంతో గర్వకారణం. మూడు దశాబ్దాలకు పైగా ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల కలగా ఉన్న విశాఖ రైల్వే జోన్.. సౌత్ కోస్ట్ రైల్వే జోన్‌గా విశాఖ కేంద్రంగా రావడం చాలా సంతోషకర మైన విషయం అని,ఒకప్పుడు అసాధ్యమని భావించిన రైల్వే జోన్ ను సాకారం చేయడం నరేంద్ర మోదీ నాయకత్వానికి నిదర్శనం అన్నారు.

దీని ద్వారా విశాఖతో పాటు ఉత్తరాంధ్ర, మొత్తం ఆంధ్రప్రదేశ్‌లో రైల్వే అభివృద్ధి, ఉద్యోగ అవకాశాలు మరింత పెరగనున్నాయి, త్వరలో రైల్వే జోన్ ప్రధాన కార్యాలయంతో పాటు క్వార్టర్స్, రైల్వే క్లబ్ వంటి నిర్మాణాలు కూడా అందుబాటు లోకి రానున్నాయన్నారు. నరేంద్ర మోదీ 25 ఏళ్ల సేవా ప్రస్థానాన్ని పురస్కరించుకుని బీజేపీ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం అని, 2047 నాటికి వికసిత్ భారత్ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. విశాఖ కేంద్రంగా సౌత్ కోస్ట్ రైల్వే జోన్ అందించిన ప్రధాని నరేంద్ర మోదీ కి ఈ సందర్భంగా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం అన్నారు. ఆయనకు ఆయురారోగ్యాలు ప్రసాదించి మరింతకాలం దేశానికి సేవ చేసే అవకాశం కలగాలని కోరుకుంటున్నాం అని మాధవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి ఎం. నాగేంద్ర, రాష్ట్ర అధికార ప్రతినిధి సుహాసిని ఆనంద్, స్టేట్ మీడియా ప్యానలిస్ట్ కే నర్సింగరావు, పార్వతీపురం జిల్లా ఇంచార్జ్ పి శ్రీనివాస్, తూర్పు నియోజకవర్గం ఇన్చార్జి కొమర రవిరాజ్, జిల్లా మీడియా కన్వీనర్ టీ కోటేశ్వరరావు, మండల అధ్యక్షుడు కే సతీష్ బాబు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఐఐ రీజనల్ సమ్మిట్ ఎగ్జిబిషన్‌ను సందర్శించిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు.

ప్రత్యేక ప్రదర్శనలో భాగస్వామ్య మైన 25 సంస్థలు.

విశాఖ, ఉత్తరాంధ్ర ఉత్పత్తులు.. పారిశ్రామిక ఆవిష్కరణలకు వేదిక.




**విశాఖపట్నం, పెన్ సత్తా, అక్టోబర్ 07:** గంభీరం ఐఐఎంలో బుధవారం నిర్వహించిన సీఐఐ రీజనల్ సమ్మిట్‌లో భాగంగా ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు సందర్శించారు. ఆయన వెంట రాష్ట్ర మంత్రులు టీజీ భరత్, బీసీ జనార్ధన్ రెడ్డి, ఎంపీ శ్రీ భరత్ ఉన్నారు. ఎగ్జిబిషన్‌లో ఏర్పాటు చేసిన వివిధ సంస్థల స్టాళ్లను వారు సందర్శించి, ప్రదర్శిస్తున్న ఉత్పత్తులు, సాంకేతికతలు, ఆవిష్కరణల గురించి ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. సీఐఐ రీజనల్ సమ్మిట్‌లో భాగంగా ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌లో వివిధ రంగాలకు చెందిన 25 సంస్థలు భాగస్వాయమయ్యాయి. ఉత్తరాంధ్ర లోని పారిశ్రామిక, వ్యవసాయ, సాంకేతిక, ఆరోగ్య, హస్తకళలు, స్థానిక ఉత్పత్తుల వైవిధ్యాన్ని ప్రతిబింబించేలా ప్రదర్శనను ఏర్పాటు చేశాయి. ఎగ్జిబిషన్‌లో హైడ్రాలిక్స్, మెటలర్జీ, మ్యానుఫ్యాక్చరింగ్ టెక్నాలజీ, హెల్త్‌కేర్, డెంటల్ సొల్యూషన్స్, అగ్రిటెక్, ఎలక్ట్రానిక్స్, పునరుత్పాదక ఇంధనం, కొబ్బరి ఫైబర్ ఉత్పత్తులు, లెదర్ పరిశ్రమ తదితర రంగాలకు చెందిన సంస్థలు తమ ఉత్పత్తులు, సాంకేతికతలు, సేవలను ప్రదర్శించాయి. అదే విధంగా అరకు కాఫీ, పొందూరు ఖాదీ, మాడుగుల హల్వా, ఆంధ్ర వుడెన్ టాయ్స్ వంటి విశాఖ, ఉత్తరాంధ్ర ప్రత్యేకతను చాటే స్థానిక ఉత్పత్తులకు కూడా ప్రాధాన్యం కల్పించారు. స్థానిక ఉత్పత్తులకు మార్కెట్ అవకాశాలను విస్తరించడంతో పాటు, పెట్టుబడిదారులు, పరిశ్రమల మధ్య అనుసంధానానికి ఈ ప్రదర్శన వేదికగా నిలిచింది. ఎగ్జిబిషన్‌లో జామి హైడ్రాలిక్స్ ప్రైవేట్ లిమిటెడ్, జూహి మెటలర్జికల్ ల్యాబ్, డెంటలిజెంట్ డెంటల్ సొల్యూషన్స్, పీబీ మ్యానుఫ్యాక్చరింగ్ టెక్నాలజీ, సెమాపి ఇన్‌స్ట్రుమెంట్స్, అక్రివిస్ హెల్త్‌కేర్, ఓషనాటిక్స్, పీలూన్ అగ్రిఫ్రెష్, మన మన్యం ప్రొడ్యూసర్స్ కంపెనీ, అవని ఆర్గానిక్స్, విన్‌విన్ స్పెషాలిటీ ఇన్సులేటర్స్ తదితర సంస్థలు పాల్గొన్నాయి. స్థానిక ఉత్పత్తులకు విస్తృత మార్కెట్ అవకాశాలు, పరిశ్రమలకు కొత్త భాగస్వామ్యాలు, పెట్టుబడులకు అవకాశాలు కల్పించే దిశగా ఈ ప్రదర్శన నిలిచింది.

# మ్యుటేషన్ దరఖాస్తులు నిర్ణీత గడువులోగా పరిష్కరించాలి.



రెవెన్యూ క్లినిక్ లో వచ్చిన అర్జీల పై క్షేత్ర స్థాయిలో విచారణ చేసి సత్వరమే పరిష్కరించాలి.

జాయింట్ కలెక్టర్ శౌర్య మాన్ పటేల్.



**అనకాపల్లి, పెన్ సత్తా, అక్టోబర్ 07:** మ్యుటేషన్ దరఖాస్తులు ఎట్టి పరిస్థితుల్లోనూ బియాండ్ ఎస్ఎల్ఏ లో ఉండ కుండా నిర్ణీత గడువు లోనే పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ శౌర్యమాన్ పటేల్ పేర్కొన్నారు. బుధవారం మధ్యాహ్నం కలక్టరేట్ సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ రెవెన్యూ, సర్వే, భూమి రికార్డులు, పౌర సరఫరాల శాఖల పై మండల, డివిజన్ ల వారిగా, గ్రామ వార్డు సచివాలయల సర్వీస్ లు, రెవెన్యూ క్లినిక్, మ్యుటేషన్ లు, పి జి ఆర్ ఎస్ లలో వచ్చిన అర్జీల పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ సంబంధిత అధికారులు ప్రతి రోజు క్షేత్ర స్థాయిలో మానిటరింగ్ చేసి, రెవెన్యూ సేవలలో ఆలస్యం లేకుండా ప్రజలకు త్వరితగతిన సేవలు అందించాలన్నారు. ప్రభుత్వ భూములను పరి రక్షిస్తూ, ఆక్రమణలను నివారించేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని డి.ఆర్వో, ఆర్డీఓలు, తహసీల్దార్లను ఆదేశించారు. జిల్లాలో వివాదరహిత భూ రికార్డులు, బాధ్యతాయుత రెవెన్యూ పరిపాలన కోసం అధికారులు మరింత చురుకుగా పనిచేయాలన్నారు. ఆన్లైన్ సేవలు, భూ వ్యాపింగ్, రికార్డులు అప్డేషన్, మ్యుటేషన్ దరఖాస్తులు వంటి సమస్యల పై కార్యాచరణ ప్రణాళిక తయారుచేసుకొని పరిష్కరించాలన్నారు. లోపాలు ఉన్న చోట వెంటనే సరిదిద్దాలని, నిర్ణీత సమయంలో నివేదికలు సమర్పించాలన్నారు. పిజిఆర్ఎస్, రెవిన్యూ క్లినిక్ లలో ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే విచారణ చేయాలన్నారు. సమావేశంలో డి.ఆర్వో వై. సత్యనారాయణ రావు, ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్లు , జిల్లా పౌర సరఫరాల అధికారి, అనకాపల్లి, నర్సీపట్నం, అడ్డు రోడ్డు ఆర్డీఓలు శ్రీనివాసరావు, వి వి రమణ, రామలక్ష్మి, ఎడి సర్వే గోపాలరాజా, అన్ని మండలాల తహసీల్దార్లు, సర్వేయర్లు, కలక్టరేట్ మేజిస్ట్రియల్, కో ఆర్డినేషన్, భూ వ్యవహారాల పర్యవేక్షకులు, తదితరులు పాల్గొన్నారు.

# పల్లె పండుగ--3.0 తో పల్లెల్లో రహదారుల అభివృద్ధి.

యలమంచిలి మండలంలో రూ.2.92 కోట్లతో 34 అభివృద్ధి పనులు.

పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సుందరపు విజయ కుమార్.




**అనకాపల్లి, పెన్ సత్తా, అక్టోబర్ 07:** యలమంచిలి నియోజకవర్గం లోని, యలమంచిలి రూరల్ మండలంలో పల్లె పండుగ--3.0 కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులను మరింత మెరుగుపరిచేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా యలమంచిలి మండలం లోని 11 గ్రామ పంచాయతీల పరిధిలో సీసీ రోడ్లు, బీటీ రోడ్ల నిర్మాణానికి మొత్తం 40 అభివృద్ధి పనులు మంజూరయ్యాయి. ఈ పనులకు మొత్తం రూ.3.82 కోట్ల అంచనా వ్యయం కేటాయించారు. మంజూరైన అభివృద్ధి పనులకు యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ కుమార్ బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రహదారి సౌకర్యాలను మెరుగుపరచడం ద్వారా ప్రజల రాకపోకలకు మరింత సౌకర్యం కలుగుతుందని తెలిపారు.పల్లెల్లో ప్రజలకు అవసర మైన మౌలిక వసతులను దశలవారీగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గ్రామాల వారీగా మంజూరైన పనుల వివరాలు ఏటికొప్పాక -- రూ.154.70 లక్షలు, బయ్యవరం -- రూ.13.70 లక్షలు, పిఎన్ఆర్ పేట -- రూ.15.00 లక్షలు, పులపర్తి -- రూ.5.50 లక్షలు, గుండ్రుపల్లి -- రూ.5.20 లక్షలు, కృష్ణాపురం -- రూ.0.54 లక్షలు, లక్కవరం -- రూ.5.20 లక్షలు, రుక్మిపురం -- రూ.7.00 లక్షలు, రేగుపాలెం -- రూ.31.80 లక్షలు, లైన్ కొత్తూరు -- రూ.41.40 లక్షలు,

సైకిల్ పాలెం -- రూ.12.20 లక్షలు.. అభివృద్ధి పనులకి కేటాయించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, గ్రామ ప్రజలు, యువకులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మద్దిలపాలెం జంక్షన్‌లో రూ.30 లక్షలతో ఆధునిక ప్రజా శౌచాలయం.

- బిఓటి విధానంలో లోటస్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో నిర్మాణం.
- ప్రజలు, ప్రయాణికుల సౌకర్యార్థం ఆధునిక వసతులతో ఏర్పాటు.
- నిత్య పరిశుభ్రతతో నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి.
- జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్.







**విశాఖపట్నం, పెన్ సత్తా, అక్టోబర్ 07:** నిత్యం రద్దీగా ఉండే మద్దిలపాలెం జంక్షన్‌లో ప్రజలు, ప్రయాణికుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ప్రజా శౌచాలయాన్ని నిత్య పరిశుభ్రతతో నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ సూచించారు. బుధవారం జీవీఎంసీ తూర్పు జోన్ పరిధి లోని మద్దిలపాలెం జంక్షన్ వద్ద జీవీఎంసీ ఆధ్వర్యంలో లోటస్ ఇంటర్నేషనల్ సంస్థ సుమారు రూ.30 లక్షల వ్యయంతో బిఓటి (బిల్డ్, ఆపరేట్ అండ్ ట్రాన్స్ఫర్) విధానంలో నూతనంగా నిర్మించిన ప్రజా శౌచాలయాన్ని జీవీఎంసీ అదనపు కమిషనర్ పల్లి నల్లన్నయ్య, తూర్పు జోన్ జోనల్ కమిషనర్ కె. శివప్రసాద్, లోటస్ ఇంటర్నేషనల్ సంస్థ వ్యవస్థాపకులు డా. సరాజ్ కుమార్‌తో కలిసి కమిషనర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజా శౌచాలయంలో ఏర్పాటు చేసిన యూరినల్స్, టాయిలెట్లు, స్నానపు గదులు తదితర సదుపాయాలను కమిషనర్ పరిశీలించారు. మద్దిలపాలెం జంక్షన్‌కు నగరం లోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో బస్సులు నిరంతరం రాకపోకలు సాగిస్తుండటంతో ప్రయాణికులు, ప్రజలకు ఈ ప్రజా శౌచాలయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ప్రజా శౌచాలయం లోని యూరినల్స్, టాయిలెట్లు, స్నానపు గదులను ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ నిత్య పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని లోటస్ ఇంటర్నేషనల్ సంస్థ ప్రతినిధులకు కమిషనర్ సూచించారు. వినియోగ రుసుముల వివరాలను ప్రజలకు స్పష్టంగా కనిపించేలా శౌచాలయం వద్ద ప్రదర్శించాలని, నిర్వహణలో ఎటువంటి లోపాలకు తావులేకుండా, ప్రజలకు అసౌకర్యం కలగకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రజా శౌచాలయం నిర్వహణ, పారిశుధ్య పరిస్థితులను జీవీఎంసీ ప్రజారోగ్య విభాగం అధికారులు నిత్యం పర్యవేక్షించేలా చర్యలు చేపట్టాలని తూర్పు జోన్ జోనల్ కమిషనర్ కె. శివప్రసాద్‌ను కమిషనర్ ఆదేశించారు. సుమారు రూ.30 లక్షలతో ప్రజా శౌచాలయాన్ని నిర్మించి నిర్వహణ బాధ్యతలు చేపట్టిన లోటస్ ఇంటర్నేషనల్ సంస్థను అభినందించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ అదనపు కమిషనర్ పల్లి నల్లన్నయ్య మాట్లాడుతూ, నిత్యం రద్దీగా ఉండే మద్దిలపాలెం జంక్షన్‌లో ప్రజలు, ప్రయాణికుల సౌకర్యార్థం లోటస్ ఇంటర్నేషనల్ సంస్థ ఆధునిక ప్రజా శౌచాలయాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. నిరంతర పర్యవేక్షణతో నిత్య పరిశుభ్రత పాటిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సంస్థ ప్రతినిధులకు సూచించారు. లోటస్ ఇంటర్నేషనల్ సంస్థ వ్యవస్థాపకులు డా. సరాజ్ కుమార్ మాట్లాడుతూ, నగర పారిశుధ్యాన్ని మెరుగుపరిచే లక్ష్యంతో బిఓటి విధానంలో సుమారు రూ.30 లక్షల వ్యయంతో ప్రజా శౌచాలయాన్ని నిర్మించినట్లు తెలిపారు. ఇది ప్రతిరోజూ ఉదయం 4 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ప్రజలకు అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. ఇందులో మొత్తం ఎనిమిది క్యూబికల్స్ ఏర్పాటు చేశామని, దివ్యాంగుల సౌకర్యార్థం పురుషులు, మహిళల విభాగాల్లో ఒక్కొక్క ప్రత్యేక క్యూబికల్‌ను ఏర్పాటు చేసినట్లు వివరించారు. ప్రజా శౌచాలయంలో యూరినల్స్ వినియోగానికి రూ.5, టాయిలెట్ వినియోగానికి రూ.10, స్నానానికి రూ.20 చొప్పున వినియోగ రుసుములు ఉంటాయని, ప్రజలకు పరిశుభ్రమైన, సౌకర్యవంత మైన సేవలు అందించేలా నిర్వహణ చేపడతామని డా. సరాజ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ డిప్యూటీ సిటీ ప్లానర్ హరిదాసు, సహాయక వైద్యాధికారి బి. ప్రసాద్ రావు, లోటస్ ఇంటర్నేషనల్ సంస్థ ప్రతినిధులు, జీవీఎంసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అచ్యుతాపురం మండలంలో రూ.5.11 కోట్లతో 26 అభివృద్ధి పనులు

- అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసిన సుందరపు.







**అచ్యుతాపురం, పెన్ సత్తా, అక్టోబర్ 07:** మండలంలో పల్లె పండుగ--3.0 కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులను మరింత మెరుగుపరిచేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా అచ్యుతాపురం మండలం లోని 17 గ్రామ పంచాయతీల పరిధిలో సీసీ రోడ్లు, బీటీ రోడ్ల నిర్మాణానికి మొత్తం 26 పనులకు
యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ కుమార్ శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రహదారి సౌకర్యాలను మెరుగుపరచడం ద్వారా ప్రజల రాకపోకలకు మరింత సౌకర్యం కలుగుతుందని తెలిపారు. పల్లెల్లో ప్రజలకు అవసర మైన మౌలిక వసతులను దశలవారీగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. గ్రామాల వారీగా అభివృద్ధి పనులు, మంజూరయ్యాయి.
అచ్యుతాపురం మండలం లోని చీమలపల్లిలో 3 పనులకు రూ.95 లక్షలు, తిమ్మరాజుపేటలో ఒక పనికి రూ.20 లక్షలు, ఎం.జె.పురంలో 2 పనులకు రూ.40 లక్షలు, రామన్నపాలెంలో 2 పనులకు రూ.40 లక్షలు, మడుతూరులో 2 పనులకు రూ.30 లక్షలు, అదే విధంగా కొండకర్లలో రూ.20 లక్షలు, ఎర్రవరంలో రూ.15 లక్షలు, దొప్పెర్లలో రూ.20 లక్షలు, భోగాపురంలో రూ.15 లక్షలు, ఖాజీపాలెంలో రూ.20 లక్షలు, రాజానపాలెంలో రూ.20 లక్షలు అంచనా వ్యయంతో పనులు చేపట్టనున్నారు. దోసూరులో 2 పనులకు రూ.18 లక్షలు, ఆవరాజంలో 3 పనులకు రూ.65 లక్షలు, జి.ధర్మవరంలో రూ.10 లక్షలు, నునపర్తిలో రూ.15 లక్షలు, పూడిమడకలో 2 పనులకు రూ.48 లక్షలు, పెద్దపాడులో రూ.20 లక్షలు కేటాయించారు. ఈ కార్యక్రమంలో డి.ఇ.ఇ లు ఏ శ్రీనివాస రావు, డి. వీరభద్ర రావు, మండల ప్రత్యేక అధికారి ఎం.యశ్వంత్ ఎం.పీ.డీ.ఒ, మండల ఇంజనీరింగ్ అధికారి పైడమ్ నాయుడు , ఇతర అధికారులు, గ్రామ ప్రజలు, యువకులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 42 రకాల వరి సాగు క్షేత్ర సందర్శనం.



ప్రకృతి వ్యవసాయ ప్రయోగాత్మక క్షేత్రంగా పెంటలో 42 రకాల వరి సాగు.



**పద్మనాభం, పెన్ సత్తా, అక్టోబర్ 07:** పద్మనాభం మండలం పెంట గ్రామంలో 42 రకాల వరి వంగడాలను సాగు చేస్తున్న ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని రైతు సాధికార సంస్థ (ఆర్వైఎస్ఎస్) జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ బుస్సల శ్యామల, జిల్లా వ్యవసాయ అధికారి చంద్రకళ సందర్శించారు. రైతు సాధికార సంస్థలో ఎన్ఎఫ్ఏ -- హెచ్ఆర్ గా పనిచేస్తున్న బి. శ్రీనివాస్ చక్రవర్తి ఈ క్షేత్రాన్ని రైతులకు ప్రకృతి వ్యవసాయం పై అవగాహన కల్పించేందుకు ప్రయోగాత్మక క్షేత్రంగా నిర్వహిస్తున్నారు. ఈ క్షేత్రంలో 42 రకాల వరి వంగడాలను ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో సాగు చేస్తున్నారు. క్షేత్ర సందర్శన సందర్భంగా బి. శ్రీనివాస్ చక్రవర్తి 42 రకాల వరి వంగడాల సాగు విధానం, వాటి ప్రత్యేకతలు, పంట వైవిధ్యం గురించి జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ బుస్సల శ్యామల, జిల్లా వ్యవసాయ అధికారి చంద్రకళకు వివరించారు. ఈ క్షేత్రాన్ని రైతులు సందర్శించి వివిధ రకాల వరి వంగడాలను ప్రత్యక్షంగా పరిశీలించేలా ప్రకృతి వ్యవసాయ ప్రయోగాత్మక క్షేత్రంగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. వరి పంటలో పంట వైవిధ్యాన్ని ప్రోత్సహించడం, స్థానిక వరి వంగడాల పై రైతులకు అవగాహన కల్పించడం, ప్రకృతి వ్యవసాయ పద్ధతుల పై క్షేత్రస్థాయిలో నేర్చుకునే అవకాశం కల్పించడం ఈ ప్రయోగాత్మక క్షేత్రం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు.

# అప్పన్న వెండి కానుకలు 'గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మింట్'కు తరలింపు.





**సింహాచలం, పెన్ సత్తా, అక్టోబర్ 07:** వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానంలో భక్తులు తమ మొక్కుబడుల రూపంలో హుండీల ద్వారా సమర్పించిన వెండి వస్తువులను శుద్ధి, భద్రతా ప్రక్రియ నిమిత్తం హైదరాబాద్ లోని ప్రభుత్వ టంకశాలకు తరలించారు. ?స్వామివారి భక్తులు సమర్పించిన మొత్తం 1,182 కిలోల 846 గ్రాముల 370 మిల్లీగ్రాముల (1182.846 కిలోలు) బరువు గల వెండి ఆభరణాలు, వస్తువులను పటిష్ట మైన భద్రత నడుమ ప్రత్యేక వాహనంలో తరలించే ఏర్పాట్లు చేశారు. ?ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి జల్లేపల్లి వెంకట్రావు కొబ్బరికాయ కొట్టి భద్రతా వ్యానును లాంఛనంగా ప్రారంభించారు. ?అనంతరం ఈవో మాట్లాడుతూ, భక్తులు భక్తి శ్రద్ధలతో సమర్పించిన వెండి కానుకలను కట్టుదిట్ట మైన పోలీస్ బందోబస్తు, ఆలయ భద్రతా సిబ్బంది పర్యవేక్షణలో హైదరాబాద్ చర్లపల్లి లోని భారత ప్రభుత్వ టంకశాలకు తరలిస్తున్నట్లు తెలిపారు. నిబంధనల ప్రకారం అక్కడ ఈ వెండిని కరిగించి, శుద్ధి చేసిన అనంతరం స్వామివారి పేరిట బ్యాంకులో డిపాజిట్ చేయడము జరుగుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో ఆర్ జె సి రాజమండ్రి, డిప్యూటీ ఈవో సింగం రాధా, అసిస్టెంట్ కమిషనర్ పల్లంరాజు, ధర్మకర్త మండలి సభ్యులు కరక దేముడు, డిప్యూటీ ఇంజనీర్ రామరాజు ఆలయ ఏఈవోలు, పర్యవేక్షకులు, ఇతర ముఖ్య అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

# కార్యకర్తలే పార్టీ కి బలమైన పునాది.

గొర్లి ధర్మవరం, వెదురువాడ వైఎస్సార్ నగర్‌లో వైఎస్సార్‌సీపీ ఐడీ కార్డుల పంపిణీ.

**అచ్యుతాపురం, పెన్ సత్తా, అక్టోబర్ 07:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని గ్రామ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా పార్టీ నాయకత్వం ముందుకు సాగుతోందని అచ్యుతాపురం మండల పార్టీ అధ్యక్షులు దేశంశెట్టి శంకర రావు తెలిపారు. యలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ ఆదేశాల మేరకు, అచ్యుతాపురం మండల పార్టీ అధ్యక్షులు దేశంశెట్టి శంకర రావు ఆధ్వర్యంలో గొర్లి ధర్మవరం, వెదురువాడ ఆర్‌అండ్‌ఆర్ కాలనీ (వైఎస్సార్ నగర్) గ్రామాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఐడీ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని ఐడీ కార్డులను స్వీకరించారు. పార్టీకి క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ప్రతి కార్యకర్తను గుర్తిస్తూ, వారిని పార్టీ కార్యక్రమాలతో మరింత సమన్వయం చేసేందుకు ఐడీ కార్డుల పంపిణీ చేపట్టినట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు దేశంశెట్టి శంకర రావు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీకి కార్యకర్తలే వెన్నెముక అని అన్నారు. గ్రామ స్థాయిలో పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కార్యకర్తల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఐడీ కార్డుల పంపిణీ ద్వారా పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయం మరింత పెరుగుతుందని, పార్టీ కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించేందుకు ఇది ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రజల సమస్యలను ఎప్పటి కప్పుడు తెలుసుకుని, వాటి పై స్పందిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని కార్యకర్తలకు సూచించారు. గ్రామ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త సమన్వయంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర పంచాయతీరాజ్ ప్రధాన కార్యదర్శి కోన బుజ్జి మాట్లాడుతూ.. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని అన్నారు. ప్రజలతో నిరంతరం మమేక మై వారి సమస్యలను తెలుసుకుని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని సూచించారు. గ్రామ స్థాయిలో పార్టీ కార్యకలాపాలను చురుగ్గా నిర్వహిస్తూ ప్రజలకు అండగా నిలవాలని అన్నారు. రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి లాలం రాంబాబు మాట్లాడుతూ.. పార్టీ కార్యకర్తలకు ఐడీ కార్డులు అందించడం ద్వారా పార్టీ సంస్థాగత కార్యక్రమాలకు మరింత ప్రాధాన్యత లభిస్తుందని అన్నారు. ప్రతి గ్రామంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయాలని సూచించారు. వైఎస్సార్‌సీపీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, గ్రామస్థాయిలో పార్టీ శ్రేణులను మరింత చైతన్యవంతం చేసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఐడీ కార్డుల పంపిణీ కార్యక్రమంతో గొర్లి ధర్మవరం, వెదురువాడ ఆర్‌అండ్‌ఆర్ కాలనీ వైఎస్సార్ నగర్ గ్రామాల్లో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. నాయకులు, కార్యకర్తలు పరస్పరం సమన్వయంతో పనిచేస్తూ పార్టీ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని ఈ సందర్భంగా ప్రతినబూనారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చేకూరి శ్రీను వాసరాజు, మండల సీనియర్ నాయకులు చేపల శ్రీరాములు, గంగూలీ శ్రీను, ఎంపీటీసీ పుర్రె సన్యాసిరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు పాముర‌మేష్, సీనియర్ నాయకులు మైనర్ రాజు, వైస్ ప్రెసిడెంట్ అన్నవరం రాజు, మహిళా సంఘం కన్వీనర్ పాము సరోజిని, బాలు, రేఖ, అప్పారావు, సత్తిబాబు, బైరాగి రాజు, సోషల్ మీడియా కన్వీనర్ పంచదార్ల నాగప్పరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు రాజన్న సంజీవి, గ్రామ సీనియర్ నాయకులు లాలం శ్రీనివాసరావు, రాజన్న రాజు, యూత్ లీడర్ కాసు బాబు, గోర్లీ రాజు, లాలం నరేంద్ర, గోర్లీ రామ్ జోగి, గోర్లీ నూకరాజు, మడక కోటేశ్వరరావు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## రెవిన్యూ మంత్రిని కలిసిన నూతన విఆర్ఓ సంఘ సభ్యులు.

- ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన బొమ్మిరెడ్డిపల్లి శ్రీనివాస రావు ని సత్కరించిన మంత్రి.





**విజయవాడ, పెన్ సత్తా, అక్టోబర్ 07:** రాష్ట్ర రెవిన్యూ శాఖా మంత్రి అనగాని సత్య ప్రసాద్ ని స్యూతంగా ఎన్నుకోబడిన రాష్ట్ర విఆర్ఓ సంఘ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. బుధవారం అమరావతి లోని మంత్రి కార్యాలయంలో విఆర్వో సంఘ సభ్యులు మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా మంత్రి అధ్యకుడుని, ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన బొమ్మిరెడ్డిపల్లి శ్రీనివాస రావు ని మంత్రి సత్కరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రాష్టంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక చేస్తున్న అభివృద్ధిని, అందిస్తున్న సంక్షేమాన్ని ఎల్లవేళలా ప్రజలకు అందేలా చూడలిసిన బాధ్యత అధికారులదే అన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన రెవెన్యూ అవకతవకల వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు అని, వాటిని సరిచేసి ప్రజలకు చేదోడుగా ఉండవలిసిన బాధ్యత ప్రతి రెవెన్యూ అధికారి పై ఉందన్నారు. నూతనకార్యవర్గం రాబోయే రోజుల్లో ప్రజలకు మరిన్ని సేవలు అందించాలి అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రంలో విఆర్ఓ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## అరకులో టీడీపీకి బిగ్ షాక్..

- ఇంజరి పంచాయతీలో వైయస్ఆర్ సీపీ లోకి భారీ వలసలు.
- అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం ఆధ్వర్యంలో చేరికలు.



**ఆరుకు, పెన్ సత్తా, అక్టోబర్ 07:** కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడం, సంక్షేమ పథకాలకు కోత పెట్టడం పై తీవ్ర అసంతృప్తితో అరకు నియోజకవర్గంలో టీడీపీ నుండి వైయస్ఆర్ సీపీ వలసలు జోరందుకున్నాయి. బుధవారం పెదబయలు మండలం, ఇంజరి గ్రామ పంచాయతీ పరిధి లోని పలు గ్రామాలకు చెందిన టీడీపీ ముఖ్య నాయకులు గెమ్మెలి ప్రసాద్, కొర్ర బొంజి నాయుడు, కిల్లో నూకరాజు, వంతల మల్లేశ్వర రావు, పి.రాజా రావు, గేమ్మెలి సంజీవ్ రావు, కొర్ర సూర, కొర్ర నాగరాజు, కిముడు ముత్యం నాయుడు, కోటి బాబు, బౌదు చంద్రశేఖర్, కిముడు గోపాల్ నాయుడు, బోరి కృష్ణారావు, పాంగి భాస్కర రావు లు అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం ఆధ్వర్యంలో వైయస్ఆర్ సీపీలో చేరారు. వారి కి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం మాట్లాడుతూ.. జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పాలనను చూసి, ఆయన నాయకత్వం పై నమ్మకంతో పార్టీ లోకి వచ్చిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక స్వాగతమని, మీకు పార్టీలో తగిన గౌరవం, ప్రాధాన్యత, సముచిత స్థానం కల్పిస్తామని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మీ అందరి సేవలను సద్వినియోగం చేసుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు కుటుంబానికి "చేయూత"ను అందించిన సహోద్యోగులు.

జిల్లా ఎస్పీ ఎఆర్ దామోదర్.



**విజయనగరం, పెన్ సత్తా, అక్టోబర్ 07:** జిల్లా పోలీసుశాఖ, విజయనగరం రూరల్ పీఎస్ లో కానిస్టేబుల్ గా పని చేస్తూ, ఇటీవల రహదారి ప్రమాదానికి గురై మరణించిన ఎస్.రమణ కుటుంబానికి "చేయూత" ను అందించేందుకు జిల్లా పోలీసుశాఖలో పని చేస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది అందించిన రూ. 1,43,800/- ల చెక్ ను అతని భార్య ఎస్.కృష్ణవేణి కి జిల్లా ఎస్పీ ఎఆర్ దామోదర్ బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ ఎఆర్ దామోదర్ మాట్లాడుతూ పోలీసుశాఖలో పని చేస్తూ ప్రమాదవశాత్తు లేదా అనారోగ్య కారణాలతో మరణించిన పోలీసు కుటుంబాలను ఆర్ధికంగా ఆదుకునేందుకు పోలీసు ఉద్యోగులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, కొంత నగదును ప్రోగు చేసి, వారి కుటుంబాలకు "చేయూత" గా అందజేయడం అభినందనీయమన్నారు. ఈ తరహా చర్యలు చేపట్టడం వలన పోలీసుశాఖ ఉద్యోగుల్లో ఐకమత్యం పెరగడంతోపాటు, వారి కుటుంబాలకు అండగా ఉన్నామన్న భరోసా లభిస్తుందని ఎస్పీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆఫీసు సూపరింటెండెంట్ వి.లలిత, పోలీసు కుటుంబ సభ్యులు, ఇతర పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# భారతీయ సంస్కృతి పరి రక్షణకు తోడ్పడండి.





- బాలలకు బిజెపి అధ్యక్షుడు మాధవ్ పిలుపు.
- జాతీయ సాంస్కృతి కోత్సవ బాలలకు అభినందన.

**మద్దిలపాలెం, పెన్ సత్తా, అక్టోబర్ 07:** దేశ, సంస్కృతి, సాంప్రదాయాల పరి రక్షణకు నవతరం తోడ్పడాలని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్ .మాధవ్ పిలుపు నిచ్చారు. వారసత్వము అభివృద్ధి చెందుతున్న భారతదేశం అనే అంశం పై న్యూ ఢిల్లీ బాలభవన్ సొసైటీ ఆఫ్ ఇండియా నిర్వహిస్తున్న జాతీయ బాలల సమైక్యతా సాంస్కృతికోత్సవంలో పాల్గొంటున్న విశాఖ జిల్లా బాల కళాకారులను బుధవారం ఆయన అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన సాంప్రదాయ కళల్లో ఎన్నో గాధలు, పద్ధతులు ఇమిడి ఉన్నాయన్నారు. విభిన్న భాషా నృత్యాల్లో ఈ బాలలు శిక్షణ పొందడం అభినంద నీయమన్నారు. జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ అక్టోబర్ 30 వతేదీ నుంచి దేశ రాజదానిలో జరుగుతున్న ఈ ప్రతిష్టాత్మక మైన బాలల ఉత్సవంలో జిల్లా నుంచి పి. నిత్య ఐశ్వర్య (పెందుర్తి), సిరియాల యామిని(ఎస్. ఎఫ్. ఎస్. స్కూల్, సీతమ్మధార) బీజపు గీతిక (బీమిలి జి వి ఎం సీ ఉన్నత పాఠశాల), కె.హెచ్. ప్రియంత (రేసపు వానిపాలెం) హాజరవుతుండడం గర్వించదగ్గ విషయమన్నారు. అంతర్జాతీయ జానపద కొరియోగ్రాఫర్ ఆర్. నాగరాజ్ పట్నాయక్ రూపొందించిన జానపద, దేశభక్తి విశిష్టత చాటి చెప్పే నృత్యాలువీరు ప్రదర్శిస్తారు. దేశం లోని పలు రాష్ట్రాల నుంచి ప్రతిభావంతు లైన బాలలు ఈ ఉత్సవంలో పాల్గొంటారు . ఈ సందర్భంగా జుట్టు మేనేజర్ గా వ్యవహరిస్తున్న కొరియోగ్రాఫర్, సీనియర్ జర్నలిస్ట్ నాగ రాజ్ పట్నాయక్ ను మాధవ్ సత్కరించారు. బాలలకు అభినందనలు తెలియ జేసిన వారిలో మాజీ సెన్సార్ బోర్డు సభ్యు డు, సంఘ సేవకుడు జి.వి. రామచంద్రరావు, వెంకట్ కిర్ల, అంతర్జాతీయ బహుభాషా కళాకారిణి ఆర్ . హర్షితా టీనా తదితరులు ఉన్నారు.

# సేవ జ్యోతి యాత్ర లో మోటార్ సైకిల్ ర్యాలీ.





**అనకాపల్లి, పెన్ సత్తా, అక్టోబర్ 07:** బిజెపి జిల్లా అధ్యక్షులు దొరపురెడ్డి పరమేశ్వర రావు, ప్రోగ్రాం కన్వీనర్ పలకా రవి ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17 భారత దేశప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన నెలరోజులు మహోత్సవంలో భాగంగా అనకాపల్లి పట్టణం నాలుగు రోడ్ల జంక్షన్ లో వికసిత్ భారత్ సంకల్ప సభ లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రసంగాన్ని ప్రత్యక్ష ప్రసారం లైవ్ ద్వారా బిజెపి కార్యకర్తలు తిలకించారు. ఈ సభలో భారతీయ జనతాపార్టీ, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం నెహ్రూ చౌక జంక్షన్ లో ఉన్న డాక్టర బిఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అక్కడ నుండి సేవ జ్యోతి యాత్రలో నెహ్రూ చౌక జంక్షన్ నుండి మోటార్ సైకిల్ ర్యాలీగా బయలుదేరారు, అనకాపల్లి బైపాస్ రోడ్ లో వద్ద ఉన్న అటల్ బీహార్ వాజ్ పేయి విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు అర్పించారు. ఈ సందర్భంగా పరమేశ్వర రావు మాట్లాడుతూ నరేంద్ర మోదీ 25 సంవత్సరాల పాలన మూసింది, ఆయన జన్మదిన నెల రోజులు మహోత్సవాలు సందర్భముగా పలు సేవా కార్యక్రమాలు చేపట్టామని, 20 సంవత్సరాల కిందట భారతదేశంలో ఎలా ఉందో, ఇప్పటి 2026 భారతదేశం ప్రపంచంలో కెల్లా నెంబర్వన్ స్థానంగా ఎదిగిందని రాబోయే కాలంలో ప్రపంచం లోనే భారతదేశం నెంబర్ వన్ గా ఉందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తపనా చౌదరి, అనకాపల్లి జిల్లా ఇన్చార్జ్ ఏపీఆర్ చౌదరి, అనకాపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్, స్టేట్ కార్పొరేషన్ చైర్మన్ పీల గోవింద సత్యనారాయణ, టీడీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పిల్లా రమా కుమారి, సీనియర్ నాయకులు ఈలి శ్రీరామ మూర్తి, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర, యువమోర్చా అనకాపల్లి జిల్లా అధ్యక్షులు రంగా రమేష్, యువమోర్చా జిల్లా ఉపాధ్యక్షులు సురేంద్ర వర్మ, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీశ్వర రావు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉయ్యూరు టౌన్ లో బాలిక పై అత్యాచారం కేసులో వ్యక్తి అరెస్ట్.

- మహిళలు, పిల్లల పై నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు.
- గన్నవరం డీఎస్పీ కే. జయకృష్ణ.



**ఉయ్యూరు, పెన్ సత్తా, అక్టోబర్ 07:** ప్రేమ, పెళ్లి పేరుతో బాలికను నమ్మించి అత్యాచారానికి పాల్పడినట్లు అందిన ఫిర్యాదు మేరకు సాయిపురం గ్రామానికి చెందిన కూచిపూడి రాంబాబు (23)తో పాటు మరి కొందరి పై నాలుగు రోజుల క్రింద ఉయ్యూరు టౌన్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. బాధితురాలు పట్టణంలో ఇంటర్మీడియట్ చదువుతున్నప్పటి నుంచి మెకానిక్ గా పనిచేస్తున్న రాంబాబు ఆమె వెంటపడుతూ, నువ్వంటే నాకు ఇష్టం.. నిన్ను పెళ్లి చేసుకుంటాను అని నమ్మించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆమె మైనర్‌గా ఉన్నప్పటి నుంచే పలుమార్లు అత్యాచారానికి పాల్పడి, తీరా మేజర్ అయిన తర్వాత పెళ్లి చేసుకోవాలని అడగగా కులాన్ని కారణంగా చూపుతూ వివాహానికి నిరాకరించినట్లు తెలిపారు. బాధితురాలు దిగులుగా ఉండటాన్ని గమనించిన తల్లిదండ్రులు ఆరా తీయడంతో విషయం బయటపడింది. అనంతరం ఉయ్యూరు టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా, పోలీసులు బీఎన్ఎస్, పోక్సో, ఎస్సీ--ఎస్టీ అత్యాచార నిరోధక చట్టాల కింద కేసు నమోదు చేశారు. కృష్ణా జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు దర్యాప్తు చేపట్టిన గన్నవరం డీఎస్పీ కే. జయకృష్ణ బుధవారం నిందితుడు రాంబాబును అరెస్ట్ చేశారు. ఈ దర్యాప్తు, అరెస్ట్ ప్రక్రియలో ఉయ్యూరు టౌన్ సీఐ టి.వి.వి. రామారావు, ఎస్సై మల్లి కాసులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ఇదే కేసులో మరో ముగ్గురి పాత్ర పై లోతుగా దర్యాప్తు జరుగుతోందని, లభించే ఆధారాలను బట్టి వారిపైనా చట్టపర మైన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ తెలిపారు. మహిళలు, పిల్లల పై జరిగే నేరాల విషయంలో అత్యంత కఠినంగా వ్యవహరిస్తాం. ప్రేమ, పెళ్లి పేరుతో బాలికలను మోసగించి, లైంగిక దాడులకు పాల్పడే వారిని ఉపేక్షించేది లేదు. బాధితులకు న్యాయం జరిగేలా సమగ్ర దర్యాప్తు చేపడతాం అని డీఎస్పీ కే. జయకృష్ణ స్పష్టం చేశారు. వేధింపులు, లైంగిక దాడులకు గురైన మహిళలు, బాలికలు భయపడకుండా పోలీసులను సంప్రదించాలని సూచించారు. బాధితుల వివరాలను గోప్యంగా ఉంచుతూ, వారికి అవసర మైన రక్షణ, సహాయం అందిస్తామని తెలిపారు.

# హిందూజా బొగ్గులారీలను నిలుపుదల చేయాలి






- పరవాడ రోడ్లు మరమ్మతులు వెంటనే చేపట్టాలి.
- సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గనిశెట్టి డిమాండ్.

**పరవాడ, పెన్ సత్తా, అక్టోబర్ 07:** మండల కేంద్ర మైన పరవాడలో హిందూజా బొగ్గు లారీలు కాలుష్యంతో ప్రజల అల్లాడిపోతున్నారని వెంటనే బొగ్గు లారీలను ఈ మార్గం నుండి నిలుపుదల చేయాలని సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గనిశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. బుధవారం పరవాడ సినిమా హాల్ జంక్షన్లో సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గనిశెట్టి మాట్లాడుతూ హిందూజా యాజమాన్యం బొగ్గు లారీలను అతివేగంగా నడపడం వలన అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని, రోడ్లు ధ్వంసం అవుతున్నాయని, రోడ్లు అధ్వానంగా ఉన్నాయని, దీని వలన ద్విచక్ర వాహనాలు అనేక ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు. రోడ్లు మరమ్మతు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎంఆర్ఓ ఆఫీస్ జంక్షన్ నుండి సినిమా హాల్ జంక్షన్ వరకు రోడ్లు పెద్ద పెద్ద గోతులతో నరకయాతన అనుభవిస్తున్నారని అన్నారు. బొగ్గు లారీలు నుండి వచ్చే ధూళి రోడ్ల పై పడి ద్విచక్ర వాహనదారులు కంట్లో పడడం వలన అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని, ఈ మార్గంలో ప్రజలు ప్రయాణించడమే కష్టంగా మారుతుందని అన్నారు. ఇప్పటి కైనా హిందూజా యాజమాన్యం బొగ్గు రైలు మార్గం ద్వారా తీసుకోవాలి తప్ప, రోడ్డు మార్గం ద్వారా చేయడం వలన ప్రజల అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఈ రోడ్ లో మరిన్ని ప్రమాదంలు జరక్కుండా చర్యలు చేపట్టాలన్నారు. హిందూజ యాజమాన్యం చేస్తున్న నిర్లక్ష్యం వల్లనే ఈ పరిస్థితి ఏర్పడిందని, వెంటనే రోడ్లు మరమ్మత్తులు చేపట్టడంతో పాటు రోడ్ల పై క్లీనింగ్ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించి వెంటనే హిందూజా యాజమాన్యానికి బొగ్గు రైలు మార్గంగా వెళ్లేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని గనిశెట్టి హెచ్చరించారు. ఎన్టిపిసి ఫ్లయాష్ లారీలు అధిక లోడుతో ప్రయాణించడం వలన ధూళి రోడ్ల పై పడి ఈ ప్రాంతం తీవ్రమైన ధూళిమయిమవుతుందని అన్నారు. కాలుష్య నియంత్రణ మండలి అధికారులు, ఆర్ అండ్ బి, పోలీస్ అధికారులు కఠిన మైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పల్లి అప్పారావు, జి శ్రీను, లచ్చి బాబు, నాయుడు, ఆర్ఎస్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి -- ఉజ్వల భవిష్యత్తు వైపు అడుగులు వేయాలి




ఈగల్ బృందం

**ధర్మవరం,అక్టోబర్ 07 (పెన్ సత్తా)**పట్టణంలోని వివేకానంద డిగ్రీ కళాశాల విద్యార్థినులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించేందుకు ఏపీ ఈగల్ ఆధ్వర్యంలో డ్రగ్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా ఈగల్ పోలీస్ అధికారులు మాట్లాడుతూ, యువత భవిష్యత్తును మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. విద్యార్థి దశలో తీసుకునే చిన్న నిర్ణయాలు భవిష్యత్తుపై ఎంతో ప్రభావం చూపుతాయని, ఒక్కసారి ప్రయత్నిద్దాం అనే ఆలోచనతో ప్రారంభమయ్యే అలవాటు క్రమంగా వ్యసనంగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు.డ్రగ్స్ వల్ల ఆరోగ్యంతో పాటు చదువు,ఆలోచనా శక్తి,కుటుంబ సంబంధాలు,ఆర్థిక పరిస్థితి మరియు భవిష్యత్తు తీవ్రంగా దెబ్బతింటాయని వివరించారు.ఎవరైనా మాదకద్రవ్యాలను తీసుకోవాలని ఒత్తిడి చేసినప్పుడు ధైర్యంగా నో చెప్పాలని విద్యార్థినులకు సూచించారు.

అదేవిధంగా,తమ స్నేహితుల్లో ఎవరైనా మాదకద్రవ్యాల వైపు ఆకర్షితులవుతున్నట్లు గుర్తిస్తే వారిని ఎగతాళి చేయకుండా,వారికి అండగా నిలిచి సరైన మార్గంలోకి తీసుకురావాలని సూచించారు. విద్యార్థులు తమ సమస్యలను తల్లిదండ్రులు, అధ్యాపకులు లేదా నమ్మకమైన వ్యక్తులతో పంచుకోవాలని తెలిపారు.మాదకద్రవ్యాల విక్రయం, సరఫరా లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసినట్లయితే ప్రజలు బాధ్యతగా అధికారులకు తెలియజేయాలని, ఏపీ ఈగల్ హెల్ప్‌లైన్ 1972కు సమాచారం అందించాలని తెలిపారు.అనంతరం విద్యార్థినులతో ప్రతిజ్ఞ చేయించారు.

ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కరణం హర్షవర్ధన్, అధ్యాపకులు,ఈగల్ ఎస్సై శ్రీహరి, విద్యార్థులు విద్యార్థినులు పాల్గొన్నారు.

# స్థానిక పోరులో 100 శాతం విజయమే లక్ష్యం పల్లా.

34 శాతం బీసీ రిజర్వేషన్లకు టీడీపీ కట్టుబడి ఉంది.

పల్లా శ్రీనివాసరావు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు.



**అమరావతి, పెన్ సత్తా, అక్టోబర్ 07:** స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్డీయే భాగస్వామ్య పార్టీలతో సీట్ల సర్దుబాటు పై చర్చలు కొనసాగుతున్నాయని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తెలిపారు. ఇప్పటికే నాలుగు దఫాలుగా భాగస్వామ్య పక్షాలతో సమావేశాలు నిర్వహించామని, సీట్ల కేటాయింపు పై ఒక అవగాహనకు వచ్చినట్లు చెప్పారు. స్థానిక పోరులో అన్ని స్థానాల్లో విజయమే ధ్యేయంగా కార్యాచరణ రూపొందిస్తున్నామని, అభ్యర్థులు--పార్టీ శ్రేణుల మధ్య సమన్వయానికి పెద్దపీట వేస్తున్నామని స్పష్టం చేశారు. సీట్ల సర్దుబాటు పై తుది నిర్ణయానికి రిజర్వేషన్ల అంశం కీలకంగా మారిందని పల్లా పేర్కొన్నారు. బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల అంశం సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్నందున బీసీ, ఓసీ తదితర కేటగిరీల వారీగా అభ్యర్థులను ఖరారు చేయలేకపోతున్నామని తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పు అనంతరం రిజర్వేషన్ల పై స్పష్టత వస్తుందని, ఆ వెంటనే సీట్ల సర్దుబాటు ప్రక్రియకు తుదిరూపు ఇస్తామని చెప్పారు. మరో రెండు, మూడు రోజుల్లో ఈ అంశం పై స్పష్టత వచ్చే అవకాశం ఉందన్నారు.

బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్నదే టీడీపీ విధానమని పల్లా స్పష్టం చేశారు. హైకోర్టు తీర్పుతో 34 శాతం రిజర్వేషన్లకు విఘాతం కలగడం పై కొంత నిరాశ ఉన్నప్పటికీ, సుప్రీంకోర్టులో సానుకూల ఫలితం వస్తుందన్న ఆశాభావంతో ఉన్నామని తెలిపారు. అనుకూల తీర్పు వస్తే 34 శాతం రిజర్వేషన్ల ప్రకారమే ముందుకు సాగుతామని, న్యాయపరంగా అది సాధ్యం కాని పరిస్థితి ఉంటే పార్టీ పరంగా బీసీలకు 34 శాతం ప్రాతినిధ్యం కల్పించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు కూడా పార్టీ పరంగా 34 శాతం బీసీ రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నాయని పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో వైసీపీ ద్వంద్వ వైఖరి అవలంబిస్తోందని పల్లా విమర్శించారు. ఒకవైపు బీసీ గర్జనలు నిర్వహిస్తూ 34 శాతం రిజర్వేషన్లకు మద్దతు ప్రకటిస్తున్నట్లు చెబుతూనే, మరో వైపు అదే అంశం పై న్యాయస్థానాలను ఆశ్రయిస్తోందని ఆరోపించారు. బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న విషయంలో టీడీపీకి ఎలాంటి సందిగ్ధత లేదని, అందుకే న్యాయపరంగా అన్ని మార్గాల్లో ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు. రిజర్వేషన్ల పై స్పష్టత వచ్చిన వెంటనే నియోజకవర్గాల వారీగా అభ్యర్థుల ఎంపికకు తుదిరూపు ఇస్తామని పల్లా తెలిపారు. స్థానిక పరిస్థితుల పై అవగాహన, ప్రజలతో అనుబంధం, అభివృద్ధి అంశాల పై పట్టున్న వారిని అభ్యర్థులుగా ఎంపిక చేసేలా కసరత్తు చేస్తున్నామని చెప్పారు. ఎన్డీయే భాగస్వామ్య పార్టీల మధ్య సమన్వయంతో పాటు అభ్యర్థులు, పార్టీ శ్రేణుల మధ్య ఎలాంటి పొరపొచ్చాలకు తావులేకుండా ఎన్నికలను సమష్టిగా ఎదుర్కొంటామని స్పష్టం చేశారు.టీడీపీ 44 ఏళ్ల ప్రస్థానంలో తొలిసారిగా అత్యధిక సంఖ్యలో నామినేటెడ్ పదవులను కూటమి భాగస్వామ్య పక్షాలకు కేటాయించామని పల్లా తెలిపారు. ఎన్నికలకు ముందు కుదిరిన రాజకీయ అవగాహనలో భాగంగా టీడీపీ నాయకత్వం కూటమి భాగస్వాముల కోసం కొన్ని పదవులను త్యాగం చేసిందని చెప్పారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన నేపథ్యంలో రానున్న రెండేళ్లలో పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు మరిన్ని అవకాశాలు కల్పిస్తామని పేర్కొన్నారు. పార్టీని అధికారం లోకి తీసుకురావడానికి అహర్నిశలు శ్రమించిన నాయకులు, కార్యకర్తలను విస్మరించబోమని పల్లా స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో పార్టీ కోసం చేసిన కృషిని నాయకత్వం గుర్తిస్తోందని, అర్హత, సేవలను పరిగణనలోకి తీసుకుని నామినేటెడ్ పదవుల్లో తగిన ప్రాధాన్యం కల్పిస్తామని తెలిపారు. కార్యకర్తల్లో అపోహలు, విభేదాలకు తావులేకుండా అందరినీ కలుపుకుని ముందుకు సాగుతామని చెప్పారు. చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యమిస్తూ ముందుకు సాగుతోందని పల్లా పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో ప్రజల్లో విశ్వాసం మరింత బలపడిందని తెలిపారు. ఎప్పుడు ఏ ఎన్నికలు వచ్చినా కూటమి ప్రభుత్వానికి మరోసారి పట్టం కట్టేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని పల్లా పేర్కొన్నారు. స్థానిక ఎన్నికల్లోనూ ఎన్డీయే కూటమి అభ్యర్థులను గెలిపించి కూటమి సత్తా చాటేందుకు పార్టీ శ్రేణులు సమష్టిగా పనిచేస్తాయని స్పష్టం చేశారు.

# చంద్రబాబు పాలనలో సీమ సర్వనాశనం

**అనంతపురం పెన్ సత్తా, అక్టోబర్ 07::** వెన్నుపోటు పార్టీ రాజకీయ కక్షసాధింపు చర్యల వల్ల రాయలసీమ ప్రాంతం సర్వనాశనం అవుతోందని మాజీ ఎంపీ తలారి రంగయ్య తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అనంతపురం జిల్లా వైఎస్సార్సీపీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు పాలనలో సీమకు కేటాయించిన కీలక సంస్థలను అమరావతికి తరలించి తీవ్ర అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. ఎయిమ్స్, లా కాలేజీ, టెక్నాలజీ సెంటర్లు, హైకోర్టు, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకుల ప్రధాన కార్యాలయాలను తరలిస్తూ రాయలసీమ ప్రజల గొంతు కోస్తున్నారని ఆరోపించారు. రిజర్వాయర్లు, సాగునీటి ప్రాజెక్టులను పట్టించుకోకపోవడంతో కరువు ఛాయలు అలుముకున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాయలసీమలో రైతులు కరువు, నీటి కొరతతో అల్లాడుతుంటే రూ.24 వేల కోట్లు సాగునీటికి ఖర్చు చేశామని ప్రభుత్వం చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. జగన్ గారి హయాంలో వచ్చిన వైద్య కళాశాలలు, నీటి ప్రాజెక్టులను కూటమి ప్రభుత్వం పూర్తిగా గాలికొదిలేసిందని విమర్శించారు. వైఎస్సార్సీపీ హయాంలో జగన్ గారు రాయలసీమలో ఐదు కొత్త మెడికల్ కాలేజీలు, కొత్త జిల్లాలు తీసుకొచ్చి అభివృద్ధి వికేంద్రీకరణకు పెద్దపీట వేశారని గుర్తుచేశారు. తిరుమల శ్రీవారి లడ్డు ప్రసాదంపై అవాస్తవాలు ప్రచారం చేసి హిందువుల మనోభావాలను దెబ్బతీసిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్ వెంటనే బేషరతుగా క్షమాపణ చెప్పాలని తలారి రంగయ్య డిమాండ్ చేశారు.

ఆయన ఇంకా ఏమన్నారంటే...

**అమరావతి మీద ఉన్న శ్రద్ధ రాయలసీమ మీద ఏదీ?:**

రాయలసీమకు వెన్నుపోటు పార్టీ చేస్తున్న నష్టం రోజురోజుకీ పెరుగుతోంది. అనంతపురంలో ఉండాల్సిన ఎయిమ్స్‌ను మంగళగిరికి తీసుకెళ్లారు, కర్నూలుకు దక్కాల్సిన లోకాయుక్త, నేషనల్ లా కాలేజ్, మానవ హక్కుల సంస్థలను అమరావతికి తరలించారు. కొప్పర్తిలో వేల ఎకరాలు కేటాయించి ఏర్పాటు చేయాల్సిన ఎంఎస్ఎంఈ టెక్నాలజీ సెంటర్‌ను కూడా అమరావతికి తీసుకెళ్లారు. కడపలో ఉన్న ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు హెడ్‌ఆఫీస్‌ను కూడా తరలించారు. తిరుపతిలోని ఎలక్ట్రానిక్స్ అండ్ ఐటీ సంస్థలను తరలించడంతో పాటు, ఐఐటీ తిరుపతిని అభివృద్ధి చేయకుండా అమరావతిలో మరో సెంటర్ ఏర్పాటు చేస్తున్నారు. చంద్రబాబుకు అమరావతిలోని 29 గ్రామాలపై ఉన్న శ్రద్ధ రాష్ట్రంపై లేదు. హైదరాబాద్‌లో అన్ని సంస్థలు ఒకే చోట కేంద్రీకృతం కావడం వల్ల తెలంగాణ ఉద్యమం వచ్చింది. ఇదే విధంగా రాయలసీమకు అన్యాయం చేస్తే రాయలసీమ ఉద్యమానికి కూడా చంద్రబాబు ప్రభుత్వమే కారణమవుతుంది. చంద్రబాబుకి నిజంగా రాయలసీమపై ప్రేమ ఉంటే రాయలసీమ నుంచి తరలించిన సంస్థలను తిరిగి రాయలసీమకు తీసుకురావాలి.

**హంద్రీనీవా లైనింగ్ పనుల పేరుతో దోపిడీ:**

రాయలసీమలో ఈరోజు ఎండిన చెరువులు, బీడువారిన పొలాలు కనిపిస్తున్నాయి. రైతులకు నిరంతరాయ విద్యుత్ ఇవ్వడం లేదు, చీనీ, దానిమ్మ, అరటి, టమాటా పంటలు నీరు లేక దెబ్బతింటున్నాయి. రూ.24 వేల కోట్లు ఇరిగేషన్‌పై ఖర్చు చేశామని చెబుతున్న చంద్రబాబు, రాయలసీమలో కొత్తగా ఒక్క చెరువుకు నీరు వచ్చినా, ఒక్క కొత్త ఎకరా సాగులోకి వచ్చినా చూపించండి, ఆ రైతు ఎవరో చెప్పండి. హంద్రీ-నీవా కాల్వల వెంట కూడా ప్రజలకు నిజంగా మేలు జరిగిందా అని కలిసి వెళ్లి చూద్దాం. ఇప్పటికే రూ.3,850 కోట్లు ఐదు సంస్థలకే ఇచ్చారు, మళ్లీ రూ.1,600 కోట్లు ఇవ్వడానికి సిద్ధమవుతున్నారు; పాత కాంట్రాక్టర్లకే పనులు కట్టబెడుతూ కొత్తవారికి అవకాశం లేకుండా చేస్తున్నారు.ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, చంద్రబాబు సన్నిహితుడు రంగరాజు ఎండీగా ఉన్న ఎన్‌సీసీకి, టీడీపీ సానుభూతిపరుడికి చెందిన టీఎన్ఎంఆర్ ప్రాజెక్టుకి కు, చంద్రబాబు సన్నిహితుడు బలుసు శ్రీనివాసరావుకి చెందిన బీఎస్సార్ ఇన్ఫ్రా కు పనులు అప్పగించిన మాట వాస్తవమో కాదో చెప్పాలి.

**చంద్రబాబుకి కరువు మ్యాన్ బిరుదు సరిపోతుంది:**

చంద్రబాబుకు 'వాటర్ మ్యాన్ ఆఫ్ ఇండియా' అనే బిరుదు తగదు, రాయలసీమ పరిస్థితి చూస్తే 'కరువు మ్యాన్ ఆఫ్ ఇండియా' అనే బిరుదే సరిపోతుంది. మేము వైఎస్సార్సీపీ తరఫున, రాయలసీమ రైతుల తరఫున డిమాండ్ చేస్తున్నాం. ముందుగా పంటలు, చెట్లను కాపాడండి, రైతులకు తక్షణ సాగునీరు అందించండి, రాయలసీమ నుంచి తరలించిన సంస్థలను తిరిగి తీసుకురండి. జగనన్న హయాంలో నంద్యాల, ఆదోని, మదనపల్లి, పులివెందుల, పెనుకొండలో ఐదు కొత్త మెడికల్ కాలేజీలు తీసుకొచ్చాం; కొత్త జిల్లాలు ఏర్పాటు చేసి పరిపాలనను వికేంద్రీకరించాం. ఇప్పటికైనా మభ్యపెట్టే మాటలు మానుకుని వాస్తవాలను చూడాలి. అలాగే తిరుమల లడ్డూ విషయంలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చేసిన బాధ్యతారహిత వ్యాఖ్యలను ఉపసంహరించుకుని భక్తులకు క్షమాపణ చెప్పాలి, లడ్డూ అంశంపై వైఎస్సార్సీపీ నాయకులపై పెట్టిన తప్పుడు కేసులన్నింటినీ బేషరతుగా వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

## స్థానిక ఎన్నికలపై అఖిలపక్ష భేటీ ఏర్పాటు చేయండి

కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘాల్ని కోరిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ




**తాడేపల్లి: పెన్ సత్తా, అక్టోబర్ 07:** ఆంధ్రప్రదేశ్‌లో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఎన్నికల ప్రక్రియపై స్పష్టత కోసం అత్యవసరంగా అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర ఎన్నికల సంఘాన్ని, అలాగే రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని కూడా కోరింది. ఈ మేరకు పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెల్లా అప్పిరెడ్డి కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘాలకు లేఖలు రాశారు. ఎన్నికల సన్నాహక చర్యలు, ఏర్పాట్లపై రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, ఓటర్లకు స్పష్టమైన, ఏకరీతి సమాచారం అవసరమని ఆయన ఈ లేఖలో పేర్కొన్నారు. ముఖ్యంగా అవసరమైన సర్టిఫికెట్ల జారీ ఆలస్యం, వార్డుల డీలిమిటేషన్, ఓటర్ల జాబితాలు, అధికార యంత్రాంగం ద్వారా బెదిరింపులు లేదా దుర్వినియోగం జరుగుతుందన్న ఆందోళనలపై సకాలంలో చర్చ జరగాలని ఆయన కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘాల్ని కోరారు.

అలాగే కుల/కమ్యూనిటీ, నో-డ్యూస్/ఎన్ఓసీ సర్టిఫికెట్ల జారీకి రాష్ట్రవ్యాప్తంగా సర్వర్ సమస్యలను కారణంగా చూపుతూ ఎదురవుతున్న అడ్డంకులపై చర్చించాలని వైఎస్సార్‌సీపీ కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘాలను కోరింది. సీనియర్ గ్రామ, వార్డు సచివాలయ అధికారుల పాత్రపై నిష్పాక్షిక విచారణ జరపాలని, సంబంధిత న్యాయ ఆదేశాలకు లోబడి చర్యలు తీసుకోవాలని కూడా విజ్ఞప్తి చేసింది. అలాగే రిజర్వేషన్లు, సీట్ల రొటేషన్, ఎన్నికల షెడ్యూల్, దశలవారీగా ఎన్నికల నిర్వహణ, నామినేషన్లు, పరిశీలన ప్రక్రియ, మేయర్లు-చైర్‌పర్సన్ల ఎన్నిక, ఓటింగ్ ఏర్పాట్లు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు, అధికారుల తటస్థత, పోలింగ్-కౌంటింగ్ సమయంలో భద్రత, ఫిర్యాదుల సకాలంలో పరిష్కారం వంటి అంశాలను అఖిలపక్ష సమావేశంలో చర్చించాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్ఈసీని, ఈసీఐని కోరింది.

ప్రతి అర్హత కలిగిన అభ్యర్థికి సమాన అవకాశాలు కల్పించడంతో పాటు, అర్హులైన ప్రతి ఓటరు ఎన్నికల్లో పాల్గొనే హక్కును పరిరక్షించేందుకు సమగ్ర సంప్రదింపులు అవసరమని లేఖలో పేర్కొంది. ఎన్నికల నోటిఫికేషన్ జారీకి ముందే, చట్టపరమైన, న్యాయపరమైన గడువులకు అనుగుణంగా వీలైనంత త్వరగా అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని విజ్ఞప్తి చేసింది. ఈ సమావేశానికి ముందుగానే అజెండాను అన్ని పార్టీలకు పంపించాలని, సమావేశం అనంతరం స్పష్టమైన లిఖితపూర్వక మార్గదర్శకాలు జారీ చేసి రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, ఏకరీతిగా అమలు చేయాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘాలను కోరింది.

## వివేకా హత్య కేసుపై చంద్రబాబు ముక్కలాట..

**తాడేపల్లి: పెన్ సత్తా, అక్టోబర్ 07:** వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసును గత ఏడేళ్లుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన స్వార్థ రాజకీయాల కోసం ఒక వెబ్ సిరీస్‌ను మించి నడిపిస్తున్నారని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పుత్తా శివశంకర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డికి ఈడీ నోటీసులు అందగానే వివేకా కుమార్తె డాక్టర్ సునీత నేరుగా వెళ్లి చంద్రబాబును కలవడమే వీరి కుట్రపూరిత రాజకీయ బంధానికి తిరుగులేని నిదర్శనమని ధ్వజమెత్తారు. తాడేపల్లి వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఇవాళ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా వివేకానందరెడ్డి కుటుంబ సభ్యులు, ఆయన్ను దారుణంగా గొడ్డలితో చంపానని చెప్పిన దస్తగిరి వంటి హంతకులు, దర్యాప్తు సంస్థలను అడ్డం పెట్టుకుని చంద్రబాబు ప్రమాదకరమైన 'మూడు ముక్కలాట' ఆడుతున్నారని ఆరోపించారు. కోర్టులో కేసు ట్రయల్ పూర్తయితే అసలు నిజాలు బయటపడి అవినాష్ రెడ్డి క్లీన్ చిట్‌తో బయటకు వస్తారనే భయంతోనే... సుప్రీంకోర్టు, హైకోర్టులలో పిటిషన్లతో కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. తద్వారా దర్యాప్తు సంస్థలను ప్రభావితం చేసి ఈ కేసును 2029 ఎన్నికల వరకు సజీవంగా ఉంచేందుకు చంద్రబాబు, సునీత, హంతకుల ముఠా కుట్ర పన్నుతోందని ఆయన విమర్శించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంకా ఏమన్నారంటే..

అవినాష్‌రెడ్డికి ఈడీ నోటీసులు రాగానే బాబుతో సునీత భేటీ..

ఆంధ్రప్రదేశ్‌లో గత ఏడేళ్లుగా వివేకానందరెడ్డి హత్య కేసును అడ్డం పెట్టుకుని చంద్రబాబు నీచమైన రాజకీయ క్రీడ నడుపుతున్నారు. వైఎస్ అవినాష్ రెడ్డి గారికి ఈడీ నోటీసులు అందిన వెంటనే సునీత నేరుగా వెళ్లి చంద్రబాబు నివాసంలో భేటీ అయ్యారు. వివేకా హత్య వెనుక, దాన్ని రాజకీయం చేస్తున్న వారి వెనుక ఉన్నది చంద్రబాబేనని మొదటి నుంచీ చెబుతున్న మా మాటలు ఈరోజు అక్షరాలా నిజమయ్యాయి. ఈ భేటీతో వారి ముఖాలకు ఉన్న రాజకీయ ముసుగు పూర్తిగా తొలగిపోయింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని ఇబ్బంది పెట్టేందుకు, తమను తాము రక్షించుకునేందుకు సునీతను చంద్రబాబు పావుగా వాడుకుంటున్నారు.

హంతకులు, దర్యాప్తు సంస్థలతో మూడు ముక్కలాట..

ఒకపక్క వివేకా కుటుంబ సభ్యులను, మరోపక్క ఆయన్ను అత్యంత కిరాతకంగా చంపామని ఒప్పుకున్న హంతకులను, ఇంకోవైపు ఈడీ, సీబీఐ లాంటి దర్యాప్తు సంస్థలను పెట్టుకుని చంద్రబాబు మూడు ముక్కలాట ఆడుతున్నారు. వివేకాను గొడ్డలితో తానే చంపానని బహిరంగంగా చెప్పిన అప్రూవర్ దస్తగిరి నిస్సిగ్గుగా టీడీపీ కేంద్ర కార్యాలయానికి వెళ్లి నేతలను కలిశాడు. మరో నిందితుడు సునీల్ ఎల్లో మీడియాలో ఇంటర్వ్యూలు ఇస్తూ ఏకంగా రాజకీయాల్లోకి వస్తానంటున్నాడు. నిన్న మొన్నటి వరకు పూట గడవని ఈ హంతకులు నేడు కడపలో కాన్వాయ్‌లు వేసుకుని తిరుగుతూ, మీసాలు తిప్పుతూ, దందాలు, బెదిరింపులకు పాల్పడుతున్నారు. టీడీపీ అండదండలు, చంద్రబాబు ప్రోద్బలం చూసుకునే వీరు ఇంత బరితెగించి విచ్చలవిడిగా వ్యవహరిస్తున్నారు.

తండ్రిని చంపిన వారిపై సునీతకు ఎందుకంత ప్రేమ?

కేసులో సుప్రీంకోర్టు వరకు పెద్ద సంఖ్యలో పిటిషన్లు వేసిన సునీత... తన తండ్రిని అత్యంత విచక్షణారహితంగా గొడ్డలితో నరికి చంపామని చెప్పిన దస్తగిరి, సునీల్ ల బెయిల్ రద్దు చేయాలని ఎందుకు ఒక్క పిటిషన్ కూడా వేయలేదు? సొంత తండ్రిని చంపిన వారిపై రగిలిపోవాల్సిన సునీతకు వారిపై ఎందుకంత ప్రేమ? సునీత పోరాటం చాలా గొప్పదంటూ ఆ హంతకులే ఆమెకు సర్టిఫికెట్లు ఇవ్వడం ఎంతటి దారుణం? సుప్రీంకోర్టులో చంద్రబాబు తరఫున వాదించే సిద్ధార్థ లూథ్రా వంటి లాయర్లే సునీత తరఫున కూడా వాదనలు వినిపిస్తున్నారు. బాబు తరఫు లాయరే సునీతకు లాయర్ కావడం, దస్తగిరి టీడీపీ ఆఫీసుకు వెళ్లడం, సునీత నేరుగా బాబు ఇంటికి వెళ్లి చర్చలు జరపడం చూస్తే ఈ రాజకీయ కుట్రల స్క్రిప్ట్ ఎక్కడ తయారవుతోందో స్పష్టమవుతోంది.

# దంచికొట్టిన వార్నర్.. బంగ్లాదేశ్‌పై ఆసీస్ ఘన విజయం



వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ 2026 టోర్నీలో ఇవాళ ఆస్ట్రేలియా ఛాంపియన్స్, బంగ్లాదేశ్ ఛాంపియన్స్ జట్లు తలపడ్డాయి. షార్జా వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా బంగ్లాదేశ్‌పై 37 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 203 పరుగులు చేసింది. కెప్టెన్ డేవిడ్ వార్నర్ (38 బంతుల్లో 66; 7 ఫోర్లు, 4 సిక్సర్లు), కల్లమ్ ఫెర్గూసన్ (36 బంతుల్లో 63; 7 ఫోర్లు, 2 సిక్సర్లు) మెరుపు అర్ధ శతకాలతో సత్తా చాటారు. వికెట్ కీపర్ బెన్ డంక్ (45 నాటౌట్) కూడా బ్యాట్ ఝులిపించాడు. బంగ్లా బౌలర్లలో అబు జయేద్ 3 వికెట్లు పడగొట్టగా.. జియావుర్ రహ్మాన్ 2, రుబెల్ హొసేన్ ఓ వికెట్ దక్కించుకున్నారు. భారీ లక్ష్య ఛేదనలో బంగ్లాదేశ్ ఏ దశలోనూ గెలుపు దిశగా సాగలేకపోయింది. కెప్టెన్ మహ్మదుల్లా (73 నాటౌట్) ఒంటరిపోరాటం చేసినా తన జట్టును గెలిపించలేకపోయాడు. నిర్ణీత ఓవర్లలో ఆ జట్టు 6 వికెట్ల నష్టానికి 166 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఆసీస్ బౌలర్లలో ఫవాద్ అహ్మద్ 2, బెన్ హిల్ఫెన్హాస్, కేన్ రిచర్డ్‌సన్, డి ఆర్కీ షార్ట్ తలో వికెట్ పడగొట్టారు.

## టీ20ల్లో ఏడవ ర్యాంక్‌కు చేరిన శ్రేయాస్ అయ్యర్



**దుబాయ్:** వెస్టిండీస్‌తో జరిగిన తొలి టీ20 మ్యాచ్ సెంచరీ కొట్టిన శ్రేయాస్ అయ్యర్ ఐసీసీ ర్యాంకింగ్స్‌లో తన ర్యాంక్‌ను మెరుగుపరుచుకున్నాడు. కెరీర్‌లోనే బెస్ట్ ర్యాంక్ అందుకున్నాడు. 43 బంతుల్లో 102 రన్స్ చేసిన అయ్యర్.. టీ20ల్లో ప్రస్తుతం ఏడవ ర్యాంక్‌కు చేరుకున్నాడు. మరో వైపు వన్డే కెప్టెన్ శుభమన్ గిల్.. ఆ ఫార్మాట్ బ్యాటింగ్ పొజిషన్‌లో టాప్‌లో ఉన్నాడు. తొలి టీ20లో విధ్వంసక ఇన్నింగ్స్ ఆడిన శ్రేయాస్ ఏకంగా 18 స్థానాలను మెరుగుపరుచుకున్నాడు. ఆ ఫార్మాట్‌లో బెస్ట్ ర్యాంక్ సాధించిన మూడవ భారత బ్యాటర్‌గా నిలిచాడు. టీ20ల్లో ఇషాన్ కిషన్, అభిషేక్ శర్మలు అగ్రస్థానంలో కొనసాగుతున్నారు. తిలక్ వర్మ 10వ స్థానంలో నిలిచాడు. టాప్-10 స్థానాల్లో నలుగురు భారత బ్యాటర్లు ఉండడం గమనార్హం. యువ బ్యాటర్ వైభవ్ సూర్యవంశీ 8 స్థానాలు ఎగబాకి 46వ ర్యాంక్‌కు చేరుకున్నాడు.

స్పోర్ట్స్

## సూపర్ కింగ్స్‌లోకి పోలార్డ్



వెస్టిండీస్ దిగ్గజ ఆల్‌రౌండర్ కీరన్ పొలార్డ్ సౌతాఫ్రికా టీ20 లీగ్‌లో జట్టు మారాడు. గత సీజన్ వరకు ముంబై ఇండియన్స్ కేప్‌టౌన్‌కు ఆడిన అతడు.. 2027 సీజన్ కోసం? జోబర్గ్ సూపర్ కింగ్స్‌తో జతకట్టాడు. ఇవాళ జరిగిన వేలంలో పోలార్డ్‌ను సూపర్ కింగ్స్ సొంతం చేసుకుంది. వేలానికి ముందు కేప్‌టౌన్ పోలార్డ్‌ను విడుదల చేసింది. దీంతో అతను 1.5 మిలియన్ ర్యాండ్‌ల (సుమారు రూ. 87 లక్షలు) బేస్‌ప్రైజ్‌తో వేలంలోకి వచ్చాడు. పోలార్డ్ సూపర్ కింగ్స్ జట్టులో విండీస్ సహచరులు జేసన్ హోల్డర్, అకీల్ హొసేన్ తదితరులతో కలుస్తాడు.

2027 సీజన్ కోసం జోబర్గ్ సూపర్ కింగ్స్ నిలుపుకున్న ఆటగాళ్లు..

జొరెన్ బాచర్, మాథ్యూ డివిలియర్స్, లియుస్ డు ప్లూయ్, డోనోవన్ ఫెరీరా, డయాన్ ఫారెస్టర్, అకీల్ హొసేన్ (వెస్టిండీస్), డువాన్ జాన్సెన్, రిలీ రోసోవ్, జాంకో స్మిత్, ప్రేనెలన్ సుబ్రాయెన్, జేమ్స్ విన్స్ (ఇంగ్లండ్)

ప్రీ సైనింగ్: జేసన్ హోల్డర్ (వెస్టిండీస్)

కాగా, ఇవాళ జరుగుతున్న వేలంలో పోలార్డ్‌తో పాటు ట్రెంట్ బౌల్ట్, ఫాఫ్ డుప్లెసిస్ మార్కీ ప్లేయర్లుగా బరిలో ఉన్నారు. మొత్తం 19 ఖాళీల కోసం ఇవాల్టి వేలం జరుగుతుంది. 2027 సౌతాఫ్రికా టీ20 లీగ్ జనవరి 17 నుంచి ఫిబ్రవరి 21 వరకు జరగనున్న విషయం తెలిసిందే.



# కాంతార పార్ట్ 3.. కొత్త ప్రొడ్యూసర్ ఎంట్రీ తప్పదా?



కాంతార 3 ఎప్పుడొస్తుందా అని ఎదురుచూస్తున్న ఫ్యాన్స్ లో ఇప్పుడు మరో ఇంట్రెస్టింగ్ ప్రశ్న మొదలైంది. ఈసారి సినిమా కంటే నిర్మాత గురించే చర్చ జరుగుతోంది. రిషబ్ శెట్టి-హోంబలే ఫిల్మ్స్ కాంబోలో వచ్చిన రెండు చిత్రాలు భారీ విజయాలు సాధించిన నేపథ్యంలో.. మూడో పార్టు కోసం కొత్త ప్రొడ్యూసర్ రంగంలోకి దిగుతున్నారనే టాక్ ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది.

అయితే కాంతార ఫ్రాంచైజీ నుంచి మూడో సినిమా రావడం దాదాపు ఖాయమే. రిషబ్ శెట్టి ఇప్పటికే క్లారిటీ ఇచ్చారు. ప్రస్తుతం కథ, స్క్రిప్ట్ కు సంబంధించిన పనులు జరుగుతున్నాయి. కాంతార మొదటి సినిమా 2022లో వచ్చింది. చిన్న బడ్జెట్ తో తెరకెక్కిన ఈ సినిమా ఊహించని స్థాయిలో విజయం సాధించింది. రిషబ్ శెట్టి యాక్టింగ్, దర్శకత్వంతో పాటు కథ, దైవ విశ్వాసాల నేపథ్యం ప్రేక్షకులను బాగా ఆకట్టుకున్నాయి.ఆ విజయంతో కాంతార ఒక సినిమాగా కాకుండా పెద్ద ఫ్రాంచైజీగా మారింది. ఆ తర్వాత కాంతార: చాప్టర్ 1ను భారీ స్థాయిలో తెరకెక్కించారు. మొదటి సినిమాతో పోలిస్తే ఈసారి బడ్జెట్ కూడా పెరిగింది. అయినా బాక్సాఫీస్ దగ్గర సినిమాకు భారీ రెస్పాన్స్ వచ్చింది. ఇప్పుడు మూడో భాగంపై అంచనాలు మరింత పెరిగాయి. రిషబ్ శెట్టి కథను మరో స్థాయికి తీసుకెళ్లేలా ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఇక్కడే కొత్త చర్చ మొదలైంది.కాంతార మొదటి రెండు సినిమాలను నిర్మించిన హోంబాలే ఫిల్మ్స్ మూడో భాగంలో కూడా కొనసాగుతుందా లేదా అనే దానిపై క్లారిటీ లేదు. రిషబ్ శెట్టి మరో నిర్మాణ సంస్థతో కలిసి కాంతార 3 చేయబోతున్నారనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఆ చర్చకు ప్రధాన కారణం రిషబ్ శెట్టి, హోంబాలే ఫిల్మ్స్ కు సంబంధించిన కొన్ని సోషల్ మీడియా సిచ్యువేషన్స్. కాంతార యానివర్సరీ సందర్భంగా రిషబ్ శెట్టి సినిమా మెమోరీస్ షేర్ చేసుకున్నారు.అయితే ఆ పోస్టులో హోంబాలే ఫిల్మ్స్ ప్రస్తావన కనిపించలేదు. అటు హోంబాలే ఫిల్మ్స్ కూడా స్పెషల్ పోస్టు చేసింది. అందులో రిషబ్ శెట్టి ప్రస్తావన లేదు. దీంతో రిషబ్, హోంబలే మధ్య ఇంకా డిఫరెన్సెస్ పెరిగాయా అంటూ నెటిజన్లు డిస్కస్ చేసుకుంటున్నారు. గతంలో కూడా రిషబ్ శెట్టి హోంబలే ఫిల్మ్స్ ను సోషల్ మీడియాలో అన్‌ఫాలో చేశారంటూ వార్తలు వచ్చాయి. అలాగే క్రియేటివ్ డిఫరెన్సెస్, డబ్బు విషయంలో విభేదాలు ఉన్నాయంటూ కొన్ని ఊహాగానాలు వినిపించాయి.కానీ వాటిపై ఇప్పటి వరకు ఎవరూ రెస్పాండ్ అవ్వలేదు. అందుకే ప్రస్తుతం కాంతార 3కి కొత్త నిర్మాత వస్తున్నారని చెప్పడం కంటే.. కొత్త నిర్మాత వచ్చే అవకాశం ఉందనే చర్చ మాత్రమే నడుస్తోందని చెప్పాలి. మరి కాంతార 3 నిర్మాణం విషయంలో చివరకు ఏ నిర్ణయం తీసుకుంటారనేది చూడాలి. హోంబలే ఫిల్మ్స్ కంటిన్యూ అవుతుందా, లేక కొత్త నిర్మాణ సంస్థ వస్తుందా అనే దానిపై అఫీషియల్ అనౌన్స్‌మెంట్ వచ్చిన తర్వాతే క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.



PENSATTA TELUGU DAILY Printed, Published, Owned by CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 ,Publishe at D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 . And Printed at Chaitanya Vaaradhi printers, Do.No 2-99 Bharanikam, Paravada Anakapalli, Visakhapatnam- 531 021. Editor: CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 , Cell: 99853 15759, RNI. No APTEL/2023/87729, E-mail:anilchinthamneni@gmail.com